సూర్య
18వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
ఆదివారం 19 జనవరి 2025 : పేజీలు 8

# ఎన్టీఆర్‌కి ఘన నివాళులర్పించిన చిన్నరాయుడు





- -అంగరంగ వైభవంగా సుగవాసి ప్రసాద్ బాబు జన్మదిన వేడుకలు
- - జాతరను తలపించేలా సుగవాసి ప్రసాద్ బాబు జన్మదిన వేడుకలు
- - ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కేరళ వాయిద్యాలు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నటరత్న పద్మశ్రీ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని శనివారం రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘననివాళులు అర్పించారు. అనంతరం మాసాపేటలో మిగతా 2లో

# ప్రజా సేవే టిడిపి నినాదం

- -రక్తదానమే మరో వ్యక్తికి ప్రాణదానం,,,
- -ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయుడు,,,
- -చంద్రబాబు ఆదర్శనీయుడు,,,
- -టిడిపి ప్రభుత్వం లోనే ప్రతి ఒక్కరికి సంక్షేమం,,,
- -రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రజాసేవ టిడిపి పార్టీ నినాదమని, ఒకరు రక్తదానం చేస్తే మరొక వ్యక్తికి ప్రాణ దానం చేసినట్లేనని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్, కూడా చైర్మన్ ముక్కారూపానందరెడ్డి తెలియజేశారు. శనివారంనందమూరి తారక రామారావు 29 వర్ధంతి సందర్భంగా భారీ రక్తదాన శిబిరాన్ని రైల్వే కోడూర్ టిడిపి పార్టీ ఆఫీస్ నందు ముక్కారూపానంద రెడ్డి , ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ , ముక్కా విశాల్ రెడ్డి గారు, ముక్కా సాయి వికాస్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా రైల్వే కోడూరు పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయుడని, ఆయన స్థాపించిన పార్టీలో ప్రజలకు సేవ చేయడం నిజంగా చాలా ఆనందంగా ఉందని, ఎన్టీఆర్ అడుగుజాడల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం ప్రజల సంక్షేమానికి పాటుపడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని,మహానటుడిగా, ప్రజానాయకుడిగా ఒకే జీవితంలో రెండు చరిత్రలు సృష్టించిన యుగ పురుషుడు ఎన్టీఆర్ అని, ప్రజాహిత పాలనకు, సంక్షేమ పథకాలకు ఆధ్యుడిగా... తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా... జాతీయ రాజకీయాలకు సరికొత్త మిగతా 2లో





# ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజ నిర్మాణం

**-కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని కేంద్రం ఆదుకుంది -ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**మైదుకూరు, మేజర్ న్యూస్ :**తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలుస్తారు. అనుక్షణం తెలుగువారి ఆత్మగౌరవం కోసం తపించిన వ్యక్తి ఎన్టీఆర్. ఎన్టీఆర్ అంటే తెలుగువారి ఆత్మగౌరవం, పేదవారి గుండెల్లో చెరగని జ్ఞాపకం, బడుగువర్గాల ధైర్యం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికంలేని సమాజాన్ని సాధిస్తామని చెప్పారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కడప జిల్లా మైదుకూరు లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు.





**రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్ :** రాజకీయాలకు కొత్త నిర్వచనం తెచ్చింది ఎన్టీఆరే. రాజకీయం అంటే పెత్తందారీ విధానం కాదు.. పేదల జీవితాలను మార్చి చూపడమని ఆయన ఆచరణలో చూపించారు. కేవలం పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే తెలుగుదేశాన్ని అధికారంలోకి తీసుకురావడం ప్రపంచంలో ఒక్క ఎన్టీఆర్ కే సాధ్యమైంది. ఒకప్పుడు మనల్ని మదరాసీ అనేవారు. ఢిల్లీని గడగడలాడించి, తెలుగువారికి ఒక గుర్తింపు తెచ్చింది ఎన్టీఆర్. సంక్షేమానికి కొత్త అర్థం చెప్పారు. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించారు. సంస్కరణలకు నాంది పలికారు. ప్రభుత్వం అంటే పాలకులు మిగతా 2లో

# రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన చమర్తి**



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ,దేశంలోనే అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం "స్వచ్ఛ ఆంధ్ర దివస్" కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి ఒక్కరు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. అంతకుముందు ఆసుపత్రి ఆవరణలోనే స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని హాస్పిటల్ సూపరింటెండెంట్ మరియు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దెపల్లి ప్రతాప్ రాజు,పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మండల అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,కమ్మ మిగతా 2లో




# స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌తో పారిశుద్ధ్యానికి పెద్దపీట

**-తంబళ్లపల్లె ఇంచార్జ్ జయ చంద్రారెడ్డి**

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం నాటి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యంలో భాగంగా పారిశుద్ధ్యానికి స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం హర్షనీయమని అధికారులతో పాటు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి పారిశుద్ధ్యానికి పెద్దపీట వేయాలని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయ చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించి అవగాహన ర్యాలీ తోపాటు క్రాస్ రోడ్లో మానవహారం లో పాల్గొని ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యం కోసం ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మా ప్రభుత్వం పెట్టిందని చెత్త పై పన్ను వేసి చెత్త ప్రభుత్వంగా వైకాపా నిలిచిందని ఎద్దేవా చేశారు. ప్రతి నెల మూడవ శనివారం అధికారులతో పాటు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాన్ని మిగతా 2లో





# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం




**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** నందమూరి తారక రామారావు 29 వర్ధంతి సందర్భంగా భారీ రక్తదాన శిబిరాన్ని రైల్వే కోడూర్ టిడిపి పార్టీ ఆఫీస్ నందు ప్రారంభించిన ఇంచార్జ్ చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి, ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ , ముక్కా విశాల్ రెడ్డి , ముక్కా సాయి వికాస్ రెడ్డి.రైల్వేకోడూరు పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు అన్నగారి విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించిన కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి, ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ మాట్లాడుతూ మహానటుడిగా, ప్రజానాయకుడిగా ఒకే జీవితంలో రెండు చరిత్రలు సృష్టించిన శకపురుషుడు ఎన్టీఆర్. ప్రజాహిత పాలనకు, సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా జాతీయ రాజకీయాలకు సరికొత్త దిశా నిర్దేశం చేసిన ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులు . మహిళలకు ఆస్తి హక్కు, బీసీలకు రిజర్వేషన్లు, రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలతో సమసమాజ స్థాపనకు బాటలు వేసిన ఎన్టీఆర్ ఆశయ సాధనకు మనందరం కృషిచేద్దాం అని లికడప అర్బన్ డెవలప్మెంట్ దానికి చైర్మన్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ మరియు ముక్కా విశాల్ రెడ్డి, ముక్కా సాయి వికాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై అభ్యంతరాలు తెలపండి



**రామాపురం మేజర్ న్యూస్:**ఎస్సీ కులాల వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం నియమించిన రాజీవ్ మిశ్రా కమిటీకి మండలములోని ఎస్సీ కులాలవారు అభ్యంతరాలు ఉంటే ఈనెల 20న చిత్తూరులో జరిగే రాజీవ్ మిశ్రా కమిటీ ముందు హాజరై తమ అభ్యంతరాలు తెలపాలని అన్నమయ్య జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటరమణ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ కులాల వర్గీకరణ కొరకై ఎస్సీ కులాల వారి అభ్యంతరాల కొరకు ప్రభుత్వం రాజీవ్ మిశ్రా కమిటీ ఏర్పాటు చేసిందని ఈ కమిటీలో ఎస్సీ కులాల వర్గీకరణ జరగాల వద్ద అని ఎస్సీ కులాల వారిని విచారించి నివేదిక ఇవ్వమని రాజీవ్ మిశ్రా కమిటీని నియమించింది. ఈ కమిటీ ఈనెల 20న చిత్తూరు లో పర్యటిస్తుందని మండలంలోని కాకుండా అన్నమయ్య జిల్లా లోని ఎస్సి కులాల వారు తమ అభ్యంతరాలను రాత మూలకంగా కమిటీకి తెలపాలని ఆయన అన్నారు.

# ఆంధ్రుల హృదయాల్లో చెరగని ముద్రవేసిన స్వర్గీయ ఎన్టీఆర్

**- ఎమ్మెల్యే షాజహాన్ బాషా,టిడిపి రాష్ట్ర కార్యదర్శి, శివరాం ప్రతాప్**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** తెలుగు ప్రజల హృదయాల్లో స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థానం పదిలంగా నిలిచిపోతుందని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా,టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల శివరాం ప్రతాప్ పేర్కొన్నారు.శనివారం పట్టణంలోని కమ్మగడ్డవీధి కూడలి నందు 20వ వార్డు కౌన్సిలర్ తులసి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఇందులో భాగంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి,జోహార్ ఎన్టీఆర్ అని పెద్దఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.బడుగు,బలహీన వర్గాల వారికి రాజకీయ అవకాశాలు కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.అదేవిధంగా 20వ వార్డు కౌన్సిలర్ తులసి,సీనియర్ నాయకులు రామకృష్ణ ఆచారి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను ఎంతో అద్భుతంగా నిర్వహిస్తారని కితాబునిచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ టిడిపి నాయకులు, కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజా సేవే టిడిపి నినాదం

**(మొదటి పేజీ తరువాయి)**దిశా నిర్దేశం చేసిన ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులు కల్పించడం గౌరవంగా భావిస్తున్నామన్నారు.

రాజకీయాల్లో మహిళల, బడుగు వర్గాల ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు, అట్టడుగు వర్గాలకు సంక్షేమాన్ని అందించేందుకు మహిళలకు ఆస్తి హక్కు, బీసీలకు రిజర్వేషన్లు, రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలతో సమసమాజ స్థాపనకు బాటలు వేసిన ఎన్టీఆర్ ఆశయ సాధనకు మనందరం కృషిచేద్దాం అని కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ మరియు ముక్కా విశాల్ రెడ్డి, ముక్కా సాయి వికాస్ రెడ్డి పేర్కొన్నారు. ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)** సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ చౌదరి,మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు,కూచివారిపల్లె మాజీ సర్పంచ్ టెక్సమో మల్లికార్జున నాయుడు,కౌన్సిలర్లు పసుపులేటి సుధాకర్,రాజేష్ ఆచారి మహిళా పార్లమెంటు అధ్యక్షురాలు అనసూయ దేవి, నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ సిద్దిక్,పట్టణ ప్రధాన కార్యదర్శి అబూబకర్,క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు,నీటి సంఘం అధ్యక్షులు నాగేశ్వర నాయుడు,ఎంపీటీసీ కేశవ, డాక్టర్ వెంకటేశ్వరరాజు, తాళ్లపాక రామ గోవిందరాజు, చెర్లోపల్లి విజయ్ కుమార్ రాజు, దగ్గుబాటి వెంకటేశ్వర నాయుడు,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మందా శ్రీనివాసులు,ముల్లగూరి సుబ్రహ్మణ్యం, మైనారిటీ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్కే కరీమ్,తెలుగు యువత రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి రేవూరి నరసింహ,తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి సింగన పరశురాం నాయుడు,సూర్యనారాయణ రాజు,వెంకట సుబ్బరాజు,మల్లికార్జున రాజు, పట్టణ ఎస్సీ సెల్ నాయకులు జడ శివకుమార్,మాజీ మండల అధ్యక్షులు కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ రాజు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**-స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి మండిపల్లి**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముందుగా ఏరియా ఆసుపత్రి కూడలిలో మానవ హారం నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం జరిగింద న్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ఇకపై ప్రతినెల మూడవ శనివారం జిల్లాలో స్వచ్ఛత కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. రాబోయే కాలంలో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి అన్నమయ్య జిల్లాను చెత్త రహితంగా స్వచ్ఛ జిల్లాగా రూపొందించడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాసు బాబు, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ లక్ష్మీప్రసాద్, డాక్టర్ వెంకట శివ, డాక్టర్ మహేశ్వరాజు, డాక్టర్ బండారి కిరణ్ కుమార్, సిబ్బంది, వివిధ శాఖల జిల్లా అధికారులు, పారిశుద్ధ కార్మికులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజ నిర్మాణం

**(మొదటి పేజీ తరువాయి)**కాదు సేవకులని చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్. దేశ చరిత్రల్లో రాజకీయాలకు కొత్తరూపు ఇచ్చారు. ఇవాళ దేశమంతా ఆహార భద్రత గురించి మాట్లాడుతున్నారు కానీ ఆనాడే పేదలకు రూ. 2కే కేజీ బియ్యం ఎన్టీఆర్ ప్రవేశపెట్టారు. పేదలకు రూ. 35 పింఛను ప్రవేశపెట్టారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో నేడు రూ. 4 వేలు పింఛను ఇస్తున్నాము. పేదలకు పక్కా ఇళ్లకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. రాజకీయాల్లోకి చదువుకున్న వారిని తీసుకొచ్చారు. బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించారు. మైదుకూరులో పుట్టా సుధాకర్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలిచాడంటే ఆనాడు ఎన్టీఆర్ వేసిన పునాదే కారణం. ఒక రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి సినీ వినీలాకాశంలో వెలుగొందారు.



### సంక్షేమానికి నిర్వచనం ఎన్టీఆర్

ఎన్టీఆర్ మగవారితో సమానంగా మహిళలకు ఆస్తిహక్కు కల్పించారు. రాజకీయాల్లో రాణించాలని మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టారు. దేశంలో మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లకు పునాది వేసింది ఎన్టీఆరే. ఆడబిడ్డలు చదువుకోవాలని మహిళా విశ్వవిద్యాలయం పెట్టారు. కర్షక, కార్మిక, మైనారిటీ సోదరులకు సంక్షేమం అందించారు. పేదరికం పూర్తిగా నిర్మూలించాలనేది ఎన్టీఆర్ కల. పేదరికం లేని సమాజం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం. ఆనాడు ఎన్టీఆర్ రాయలసీమ ప్రజల దాహార్తిని తీర్చేందుకు, ఎండిపోయిన ప్రాంతానికి సాగు నీరందించేందుకు తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. కడప జిల్లాలో గండికోట ఎన్టీఆర్ చలవేనని చంద్రబాబు గుర్తు చేశారు.

### సీమ రైతాంగం మీసం తిప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి :

ఏపీ జీవనాడి పోలవరం. 4 వేల టీఎంసీల గోదావరి నీరు సముద్రంలోకి వృథాగా పోతోంది. నేను ముందస్తు జాగ్రత్తలు తీసుకొని రాయలసీమలో ప్రాజెక్టులను నీటితో నింపాను . పోలవరం నుంచి 300 టీఎంసీల నీరు సీమకు వస్తే ఇక్కడ ప్రగతి పరుగులు పెడుతుంది. గత ప్రభుత్వం పోలవరాన్ని గోదావరిలో ముంచేసింది. రూ. 12,157 కోట్లు కేంద్రం ఫేజ్ వన్ కింద ఇవ్వడంతో డయాఫ్రం వాల్ ప్రారంభించాం. రెండేళ్లలో పోలవరం పూర్తిచేస్తాం. ఇప్పటికే పోలవరం కృష్ణా అనుసంధానం చేశాం. కృష్ణా డెల్టాలో వాడే నీరు శ్రీశైలం ద్వారా సీమకు అందించాం. రాబోయే రోజుల్లో పోలవరం-బనకచర్ల అనుసంధానం చేయగలిగితే గేమ్ ఛేంజర్ అవుతుంది. బనకచర్ల వరకూ నీరు తీసుకురావడం నా జీవితాశయమని చంద్రబాబు చెప్పారు.

# స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌తో పారిశుద్ధ్యానికి పెద్దపీట

**(మొదటి పేజీ తరువాయి)**నిర్వహించి సంపూర్ణ ఆరోగ్యానికి సహకరించాలని అందరి చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాఘవేంద్ర,ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, ఏవో థామస్ రాజా,ఈఓఆర్ డి దిలీప్ కుమార్, ఎంఈఓ త్యాగరాజు, ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప, ఈసీ రామన్న, సర్పంచ్ నీలూఫర్, కార్యదర్శి రామకృష్ణ, టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, పురుషోత్తం, రామలక్ష్మమ్మ, అధికారులు, మహిళా సంఘాలు, ఉపాధి హామీ, పంచాయతీ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా సుగువాసి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు



**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ :** రాజంపేట పట్టణంలోని పాత బస్టాండు బైపాస్ సర్కిల్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం రాజంపేట టిడిపి నాయకులు 29వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్లో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పాలాభిషేకాలు చేసి గజ మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సుగవాసి సుబ్రహ్మణ్యం , జిల్లా పార్లమెంట్ లీగల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, గీతాంజలి విద్యా సంస్థల అధినేత టిడిపి నాయకులు వెంకటరమణ లు విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా సుగవాసి సుబ్రమణ్యం మాట్లా డుతూ ఎన్టీఆర్ కారణజన్ముడని ఆయన ముఖ్యమంత్రిగా ప్రవేశపెట్టిన పథకాలు ఈరోజు దేశమంతా ఆచరిస్తున్నాయన్నారు. వారు మనకందరికీ ఆదర్శనీయులని వారి అడుగుజాడల్లో మనమందరం నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగినేని నాగేశ్వరరావు, సునీత , విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ షామీర్ భాష, తల్లం శెట్టి రమేష్, మేక రమణ, మేక నరసింహులు, పీరు సాహెబ్ , సుధాకర్ , మసీద్ అధ్యక్షుడు సిరాజ్ భాష, కంబయ్య గారి నరసింహ, సుబ్బ నరసయ్య , దగ్గుపాటి రవి , ఎంఎల్ నారాయణ, పత్తిపాటి రవి, డి మారుతీ, కృష్ణ రెడ్డి, బాబు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ బృహత్తర కార్యక్రమం

– ఏపీ టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ వెల్లడి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం బి.కొత్తకోట మండలంలోని హార్సిలీహిల్స్ నందు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఏపీ టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ మరియు మున్సిపల్ కమిషనర్ జి.వి పల్లవి,తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ జయచంద్రరెడ్డిలు ప్రారంభించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని,అలాగే బి.కొత్తకోట నగర పంచాయతీ కార్యాలయం నుండి దిగువ బస్టాండ్ మీదుగా జ్యోతి బస్టాండ్ వరకు మున్సిపల్ అధికారులు మండల అధికారులు,సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. స్థానిక జ్యోతి బస్టాండ్ కూడలి నందు మానవహారం ఏర్పడి స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం బస్టాండ్ పరిసరాలలో స్థానిక ప్రజలు,అధికారులు, నాయకులతో కలిసి అక్కడ ఉన్న చెత్తాచెదారాలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు.ఈ కార్యక్ర మంలో పెద్దఎత్తున మున్సిపల్,రెవెన్యూ,శిశు సంక్షేమ శాఖ,మండల సమాఖ్య అధికారులు,సిబ్బంది తెదేపా నాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ లేఔట్లలో పనులను పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోటి మండలం దిగువ అబ్బవరం ఎన్టీఆర్ నగర్ గృహ నిర్మాణ లేఔట్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి రూరల్ దిగువ అబ్బవరం ఎన్టీఆర్ నగర్ లేఔట్‌ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పలు పనులను తనిఖీ చేశారు. సదరు లేఔట్ మరియు ఏపీ మోడల్ స్కూల్ ఎదురుగా ఉన్న లేఔట్లలో సీసీ రోడ్ల నిర్మాణ ప్రగతి, విద్యుత్ పోల్స్, మరియు లైన్ల ఏర్పాటు, నీటి వసతి, ఇతర మౌలిక వసతుల కల్పన, ఆర్చి నిర్మాణం తది తరాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు జారీ చేశారు. చేపట్టిన పనులను ఈ మాసంతం లోగా నాణ్యతగా పూర్తి చేయాలని అధి కారులకు కలెక్టర్ సూచిం చారు. పనుల పూర్తిలో భాగంగా రోజువారి ప్రగతిని తనకు తెలియ జేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అనంతరంవివిధఅంశాలలోచర్చించి తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఈ దయాకర్ రెడ్డి, హౌసింగ్, డ్వామా పీడీ లు శివయ్య, వెంకటరత్నం, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ప్రస న్నకుమార్, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, హౌసింగ్ డిఈ సుబ్బరామయ్య, ఏఈ రామ్మోహన్ రెడ్డి, తాసిల్దార్ పుల్లారెడ్డి, ఎంపీడీవో వెంకటేష్, విద్యుత్తు, హౌసింగ్ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విశ్వవిఖ్యాత నట సార్వభౌమునికి ఘన నివాళి



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఉమ్మడి తెలుగు రాష్ట్ర ప్రజల ఆత్మ బంధు ఒకప్పటి ఉమ్మడి తెలుగు రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కీర్తిశేషులు నందమూరి. తారక రామారావు 29వ వర్ధంతి సంద ర్భంగా శనివారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట ప్రధాన కూడలిలో ఉన్న తెలుగుదేశం పార్టీ స్థూపం వద్ద మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ నందమూరి .తారక రామారావు అనే పేరు వినగానే తెలుగు రాష్ట్ర ప్రజానీకానికి మనసు పులకరించి పోతుందని ఆయన నటన సామ్రాజ్యంలో జీవించి తెలుగుతనం ఉట్టిపడే విధంగా అభినయం చేసినందువలన విశ్వవిఖ్యాత నట సార్వభౌమునిగా చరిత్రలోకి ఎక్కడమే కాకుండా తెలుగు రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో రాజకీయరంగంలో ప్రవేశించి తెలుగుదేశం పార్టీని స్థాపించి రాష్ట్ర ప్రజల మనసులను దోచుకుని ముఖ్యమంత్రిగా గెలిచి తెలుగుజాతి గర్వించే విధంగా రాష్ట్ర ప్రజలను ఏకతాటిగా నిలబెట్టడం ఆయనకే సాధ్యమన్నారు.ఆయనపరిపాలనలోరాష్ట్ర ప్రజలు పలు సంక్షేమ పథకాలతో సుభిక్షంగా జీవనం సాగించారన్నారు. ఈనాడు ఆయన భౌతికంగా లేకపోవడం బాధాకరమైనప్పటికీ ఆయన జ్ఞాపకాలు తెలుగు రాష్ట్రాల ప్రజల్లో చెరగనిముద్రవేసుకొనిఅజరామరంగనిలుస్తాయనితెలిపారు. ఈ కార్యక్ర మంలోమండలతెలుగుదేశంపార్టీ నాయకులు ఎస్ వెంకటరమణ, కొత్తపల్లి. బొబ్బిలిరాయుడు, పత్తి సుబ్బరాయుడు, వీరాంజనేయ రెడ్డి, కొత్తపల్లి శ్రీను, అయ్యవారయ్య, సాధు. శ్రీనివాసులు ,రామసుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

## పాలగిరి సిద్ధ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువు మండలంలో మండల కూడలి నందు ములకలచెరువు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పాలగిరి సిద్ధా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని అతిపెద్ద కేకును కట్ చేసి నందమూరి తారక రామారావుకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీనాయకులు వెంకటస్వామి, ముత్తుకూరు మౌలా, చింతకుంట్ల కేశవులు, చెన్నకృష్ణ ,జెసిబి సుధాకర నాయుడు ,కక్కల సుదర్శన, అగ్రహారం జహీర్ ,బి శంకర్నారాయణ, విజయస్వామి, రామకృష్ణంరాజు, కే నాగమల్లప్ప , గుత్త సుధాకర్ నాయుడు, జిల్లా ఆదినారాయణ ,ఎం సుధాకర్ నాయుడు ,నాగేంద్ర, రామానుజులు, గొడ్డు మర్రి రవి, తంబళ్ల శివన్న, సోమశేఖర్ ,శంకర ,గాండ్ల రెడ్డప్ప ,గంగాధర్ ఏటిగడ్డ పల్లి, షాను ,శంకర్, శీన ,రెడ్డప్ప ,ఉమాశంకర్ శివన్న ,ఎం విజయ్, ప్రతాపు, ప్రతాప్ నాయుడు, ముత్యాల వెంకటరమణ ,కృష్ణప్ప ,రెడ్డప్ప, అజయ్ తుల్లా, శేఖర్ నాయుడు, డ్రైవర్ శీన, రవి కిరణ్, బసివి శ్రీనా, బి చంద్ర, నాగరాజు ,మల్లికార్జున, దామోదర ,నారాయణస్వామి నాయుడు ,వెంకటాద్రి నాయుడు నాయుడు, లక్ష్మీపతి, భాస్కర్ నాయుడు, కట్ట కిరణ్ ,కట్ట చలపతి, ఇమామ్ ,లక్ష్మన్న, ఆది, గోవిందు ,మహేష్ ,ఆది, ప్రసాదు ,జి పెద్ద రెడ్డప్ప, రవణప్ప ,మండి రసూల్, ఆదినారాయణ ,సలీం ,హరీష్ సంతోష్ ,రవి ,వినోద్, సులేమాన్ ,ఆదర్శ్ ,మహాభాష, గుడిపల్లి నారాయణప్ప, సుబ్బి నాయుడు ,కల్వపల్లి కాజా ,సయ్యద్ అలీ ఖాన్, తుంగపల్లి రామచంద్ర, ఎం భాస్కర నాయక్ , నరసింహులు ,షేక్ అమీన్ పీర్, పి నాగభూషణ, రాము, అంగడి రవణప్ప ,తంబళ్ల శంకర, దేరంగుల దాసు ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాటరీ షాపును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు: పట్టణంలో తులసి స్కూల్ ప్రక్కన వైయస్సార్సీపి ముస్లిం మైనారిటీ నాయకులు సంధాన్ గారి నూతన బ్యాటరీల షాపు (ఎస్ఎం మషాల్లాహ్ ట్రేడర్స్)ప్రారంభోత్సవంలో పాల్గొని రిబ్బన్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన వైయస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఈ కార్యక్ర మంలో వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి,జిల్లా కోఆప్షన్ సభ్యులు అన్వర్ బాషా,మందల నాగేంద్ర, వెంకట్రెడ్డి, క్రిష్ణరెడ్డి, కరీముల్లా, శంకరయ్య, పాల్గొన్నారు.



## గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నైపుణ్య దినోత్సవం

– సిడిపిఓ సౌభాగ్యమ్మ

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం అన్నమయ్య జిల్లా యువ అధికారి కె.మణికంఠ ఆదేశాల మేరకు స్థానిక గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నైపుణ్య దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రైల్వేకోడూరు ఐసీడియస్ ప్రాజెక్ట్ సిడిపిఓ టి. పి.సౌభాగ్యమ్మ మాట్లాడుతూ సౌకర్య వంతంగా అధునాతన పద్ధతులతో టైలరింగ్ వృత్తి ద్వారా మంచి ఆదాయం పొందవచ్చునన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలే కాకుండా స్వతహాగా స్వంతంగా కొత్త పద్దతులతో వృత్తిలో వృద్ధి సాధించాలన్నారు. డిఆర్‌డిఏ వెలుగు ఏ పీఎం వసుంధర మాట్లాడుతూ రైల్వేకోడూరు ఇటువంటి శిక్షణ లభించడం గొప్ప విషయమన్నారు. ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వంతంగా షాపులు ఏర్పాటు చేసుకుని మరికొంత మందికి ఉపాధి కల్పించాలన్నారు. ఏసిడిపిఓ టి.సరళా దేవి మాట్లాడుతూ మహిళలు బాలికలు వృత్తి నైపుణ్యంతో పాటు బాల్యవివహాలు జరగకుండా చూడాలన్నారు. ఐసిడియస్ కోడూరు ప్రాజెక్ట్ సూపర్వైజర్ ఏ.సుబ్బలక్ష్మి ట్రస్ట్ చైర్మన్ పార్థ సారధిని అభినందించారు. ట్రస్ట్ చైర్మన్ కె.పార్థ సారధి మాట్లాడుతూ వృత్తిలో అభివృద్ధి సాదించేందుకు ట్రస్ట్ ఆధ్వర్యంలో అధునాతన టైలరింగ్ బోటిక్ నిర్వహణ కోర్సును అందిస్తున్నామన్నారు. అందులో భాగంగా కొన్ని కుట్లు పద్ధతులను వివరించారు. ప్రధానమంత్రి ఇంటర్ షిప్ ప్రోగ్రాం




ద్వారా నిరుద్యోగ యువత ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా దేశంలోని ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశం పొందవచ్చునని, రిజిస్ట్రేషన్ కొరకు తమను సంప్రదించాలన్నారు. కెనరా బ్యాంక్ ఆర్సీటీ కడప వారు ఇస్తున్న ఉచిత శిక్షణా కార్యక్రమాల గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ట్రస్ట్ కో ఆర్డినేటర్ పల్లవి, లహరి మహిళలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
19 జనవరి 2025

# స్వర్గీయ నందమూరి తారకరామారావు ఓ కారణజన్ముడు



**- వర్ధంతి వేళ కొనియాడిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా**

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రిస్వర్గీయనందమూరి తారకరామారావు ఓ కారణజన్ముడని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా కితాబునిచ్చారు.శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా కమ్మగడ్డ వీధి ఎన్టీఆర్ సర్కిల్, నిమ్మనపల్లి సర్కిల్ తదితర ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రుల ఆత్మగౌరవం పేరిట తెలుగుదేశం పార్టీని స్థాపించి పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందజేసిన మహనీయుడని కొనియాడారు.పార్టీని స్థాపించిన ఆరు నెలల్లోనే అత్యధిక శాసనసభ స్థానాల్లో విజయం సాధించి తెలుగువారి సత్తాను ఢిల్లీకి తెలియజేశారన్నారు. ఎన్టీఆర్ ఆశయసాధన కోసం సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ కృషిచేస్తున్నారని వెల్లడించారు.అనంతరం నిమ్మనపల్లి కూడలి నందు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పార్టీ పరిశీలకులు గాజుల శివరాం ప్రతాప్,టౌన్ బ్యాంక్ ఛైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,మోడెం సిద్ధప్ప, ముసలి కుంట నాగయ్య, బాలుస్వామి, షంషీర్, నాగూర్ వలి,ఉప్పు రామచంద్ర,బొమ్మిశెట్టిపురుషోత్తం, యర్రబల్లివెంకట రమణారెడ్డి, డ్యాన్స్ రెడ్డెప్ప,కమలా మర్రి కృష్ణ, అప్పినపల్లి భాస్కరాచారి, నాగార్జున బాబు,రామిశెట్టి నీలకంఠ,జెసిబి మధు సూదన్ రెడ్డి,శ్రీనివాసులు నాయుడు,జెసిబివేణు,బాబా,బీదంగురునాథ్ యాదవ్,జోళపాలెందేవేంద్ర,చెంద్రా యుడు, సోముమంగళప్రభాకర,హెూటల్‌శంకర,వేమయ్య, పులి మహాలక్ష్మి,రాధమ్మ,బైగారిభారతినాయుడు, నాగమణి, లక్ష్మీదేవి,హసీనా తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఎన్టీఆర్

**- తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు కితాబు**





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** దేశ రాజకీయాల్లో స్వర్గీయ ఎన్టీఆర్ ఓ లెజెండ్ అని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు కితాబు నిచ్చారు.శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని జనసేన రాయలసీమ జిల్లాల కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి, ఆర్.జె. వెంకటేష్,దొమ్మలపాటి యశస్విరాజ్,మార్పురి శశిధర్ రావు,దేవరింటి శ్రీనివాసులు,యాదగిరి దొరస్వామి నాయుడు,ఎస్.ఎల్.వి రఘు,కొయ్యల మండి రాజారెడ్డి,నిమ్మనపల్లి రత్నమయ్య,నాదెండ్ల అరుణ్ తేజ,మేకల రెడ్డి శేఖర్,పఠాన్ ఖాదర్ ఖాన్,మహబూబ్ ఖాన్,సికిందర్,విద్యాసాగర్,శ్యామల తదితరులతో కలిసి ఎన్టీఆర్ సర్కిల్ నందు గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజమే దేవాలయం...ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించారని,స్థాపించిన ఆరునెలల్లోనే అఖండ విజయం సాధించి సరికొత్త చరిత్ర సృష్టించారన్నారు.పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి,బడుగు,బలహీన వర్గాలకు రాజకీయాల్లో అవకాశం కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీని సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ దిగ్విజయంగా ముం దుకు తీసుకెళుతున్నారని,ఇందుకు 2024 ఎన్నికల ఫలితాలు నిదర్శన మన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలు,ప్రజలకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.



# స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ సాధనకు పునరంకితమవుదాం

**- డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పిలుపు**

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** తెలుగు ప్రజల హృదయాల్లో చరిత్ర ఉన్నంత వరకు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ స్వర్గీయ నందమూరి తారక రామారావు చిరస్మరణీయంగా నిలచే ఉంటారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి,ఏబిసి ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి అన్నారు.శనివారం నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎన్.టి.ఆర్ సర్కిల్ నందు ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి,పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ నందమూరి తారకరామారావు పేదవాడికి కూడు,గుడ్డ,నీడ ఏర్పాటు చేసే లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకు వచ్చారని గుర్తుచేశారు.రెండు రూపాయల కిలో బియ్యం,ఆడవారికి ఆస్తిలో సమాన హక్కు,సామాజిక పింఛన్లు మొదటిసారిగా అమలు చేసి చరిత్రలో నిలిచి పోయారని పేర్కొన్నారు.ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం గర్జించిన యుగపురుషుడు అన్న ఎన్టీఆర్ అన్నారు.బడుగు,బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన మహానేత స్వర్గీయ ఎన్టీఆర్ అని గుర్తు చేశారు.ఆయన ఆశయాల సాధనకు పునరంకితం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు ప్రభాకర్ పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి ప్రభుత్వాన్ని ఆశించాల్సిన పనిలేదు

**ఒంటిమిట్ట. మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలం నరసన్నగారిపల్లి యువత గల్ఫ్ దేశమైన కువైట్‌లో కమిటీగా ఏర్పడి తమ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వాన్ని ఆశించాల్సిన పనిలేదంటూ మేమున్నామంటూ తమ గ్రామస్తులకు భరోసా ఇవ్వడం ఎంతో శుభపరినామంగా చెప్పవచ్చు. ఆనందించాల్సిన కొన్నివిషయాల్లోకి వెళితే ఒంటిమిట్ట మండలం వరుసనగారి పల్లె అనే చిన్న గ్రామం కలదు. వర్షాలు సకాలంలో పడక పంటలు సక్రమంగా పండక పోవడం నిరుద్యోగ సమస్య ఆ గ్రామంలో విలయ తాండవం చేస్తున్న దురదృష్టకర సమయంలో తమ కుటుంబాలను పోషించుకునేందుకు ఆ గ్రామంలోని కొంతమంది యువకులు జీవనోపాధికై గల్ఫ్ దేశమైన కువైట్ కు వెళ్లడం జరిగింది. తమ గ్రామంలోని ప్రజలు సమస్యలతో కష్టాలు పడుతున్న కారణంగా గ్రామం అభివృద్ధి చెందా లన్నా, ఏవైనా సమస్యలు పరిష్కారం కావాలన్నా స్థానిక నాయకులను, ప్రభు త్వాన్ని మొరపెట్టుకోవాల్సిన పరిస్థితి గల్ఫ్ లో ఉండే యువకులకు చరవాణి ద్వారా తమ కుటుంబీకులు సమాచారం అందించడం జరిగింది. ఎలాగైనా సరే తమ గ్రామాన్ని అభివృద్ధి పరచాల్సిన మహెూన్నతమైన బాధ్యతను తమ భుజస్కందాలపై వేసుకున్నారు. కువైట్లోని ఉమేరియా పార్కులో సంక్రాంతి పండుగ సందర్భంగా అందరూ వనభోజనం ఏర్పాటు చేసుకున్నారు. నరసనగా రిపల్లె గ్రామానికి చెందిన యువకులందరూ విందు భోజనంలో పాల్గొన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఒకరినొకరు తోడుండి తమ గ్రామాన్ని ప్రజలను అభివృద్ధి చేసుకునే విధంగా పరిష్కారాలకు ప్రభుత్వాన్ని నమ్ముకొని నాయకులపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా అభివృద్ధి బాటలో పయనించే విధంగా ఉండాలని తీర్మానం చేసుకున్నారు. ఇందుకోసం కమిటీగా నియమించుకోవడం జరిగింది. ఈ కమిటీలో గ్రామ సమస్యలనుచర్చించుకునిసభ్యులందరూ కలిసి చందాలు వేసుకొని గ్రామ అభివృద్ధి ,సమస్యలు పరిష్కారం చేయడం సేకరించిన డబ్బులు గ్రామ ప్రజా ప్రయోజనాలకు ఖర్చు పెట్టడం జరుగు తుందన్నారు. కావున తమ గ్రామ సమస్యలు ఏమైనా ఉంటే




స్వయంగా తమకు సమాచారం అం దించాలని గ్రామస్తులను కోరడం జరిగింది. గ్రామ అభివృద్ధి కోసం తాము అహర్నిశలు కష్టపడతామని గ్రామ ప్రజల శ్రేయస్సు అభివృద్ధి తమకు ప్రధాన లక్ష్యమని ఎల్లప్పుడూ వెన్నంటి ఉంటామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ ఆనంద విషయం తెలిసిన వెంటనే నరసన్నగారిపల్లె గ్రామంలో ప్రజలు ఆనందంలో మునిగిపోయారు. నరసన్నగారిపల్లె గ్రామ యువత సంకల్పించిన విధంగా మిగిలిన గ్రామ యువత ఇటువంటి సత్కసత్కార్యక్రమానికి శ్రీకారంచుట్టినచోఒంటిమిట్ట మండలమంతా అభివృద్ధి బాటలో ప్రయాణిస్తుంద నడంలో ఎటువంటి సందేహం లేదు. విదేశాల్లో ఉన్న మండల యువత అదే బాటలో ప్రయాణించాలని ఆశిద్దాం.

# స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో విద్యార్థినులు భాగస్వాములు కావాలి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశా లలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెలలో మూడవ శనివారం కళాశాల ఆవరణంలో పరిసరాల పరిశుభ్రతను పాటించి, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని విద్యార్థినులకు పిలుపునిచ్చారు.అలాగే విద్యార్థినులు పరిశుభ్రతను పాటించడం ద్వారా అంటువ్యాధుల నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునన్నారు.కళాశాల పరిశుభ్రతే రాష్ట్ర పరిశుభ్రతకు దారి తీస్తుందని తద్వారా పరిశుభ్రమైన దేశంగా అభివృద్ధి సాధించగలమని తెలిపారు.అనంతరం కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డప్ప రెడ్డి మాట్లాడుతూ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పరిశుభ్రతను పాటించడం వల్ల భవిష్యత్తు తరాల వారికి మార్గదర్శకం అవుతారని పేర్కొన్నారు.విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత వలన అనారోగ్యానికి గురికాకుండా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ను నిర్మించగలరని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్,విద్యార్థినులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనకు కలసికట్టుగా కృషిచేద్దాం

**- కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పిలుపు**




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** సమిష్టి కృషితో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాకారం చేద్దామని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పిలుపునిచ్చారు. శనివారం కురవంక పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ పంచాయతీలో మెరుగైన పారిశుద్ధ్యం కొరకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రతివారం పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.పంచాయతీ కార్మికుల సేవలు అమోఘమన్నారు.పంచాయతీలోని ప్రజలు పారిశుధ్యంపై అవగాహన పెంచుకోవాలని,తద్వారా స్వచ్ఛ ఆంధ్రలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం పంచాయతీ సిబ్బంది,సచివాలయ సిబ్బంది,ప్రజల చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు కృష్ణమూర్తి, నాగరాజ,పంచాయతీ కార్యదర్శి షబానా,బీవైఎస్ పునీత్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- ఆర్డిఓ శ్రీనివాస్**

**పీలేరు మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్‌లో భాగం శనివారం పీలేరు గ్రామపంచాయతీ పీలేరు పట్టణం నందు గౌరవ ఆర్డిఓ శ్రీనివాస్ రాయచోటి వారి ఆధ్వర్యంలో పీలేరు గ్రామపంచాయతీ కార్యాలయం నుండి క్రాస్ రోడ్డు కూడలి వరకు అశేష జనం, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, పీలేరు మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు, ఆరోగ్య సిబ్బంది, మండల స్థాయి అధికారులు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, పోలీస్ శాఖ వారి సిబ్బంది మరియు విద్యాశాఖ నుండి యన్ సి సి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఈ యొక్క కార్యక్రమంలో ర్యాలిగా పాల్గొని పీలేరు క్రాస్ రోడ్డు కూడలి నందు మానవహారంతో ఈ యొక్క స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ను విజయవంతం చేయడం జరిగినది. తదుపరి పారిశుద్ధ్య సిబ్బంది విడిపోయి పీలేరు పట్టణంలోని వివిధ ప్రధాన ప్రాంతములలో చెత్త తొలగించు కార్యక్రమంలో పాల్గొనుటకు సమాయత్తమైనారు.



# సంక్షేమ పాలనకు యుగపురుషుడు నాంది

## ,ఎన్టీఆర్ అడుగుజాడలలో తెదేపా - పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు





రాజంపేట, మేజర్ న్యూస్: తెలుగు సినిమా రంగాన్ని, దేశ రాజకీయ రంగాన్ని మలుపు తిప్పి నూతన చరిత్రకు నాంది పలికిన మహోన్నత వ్యక్తిత్వం ఎన్టీఆర్ సొంతం.జీవితంలో ఆయన అధిరోహించిన ప్రతి మెట్టు తన స్వయంకృషితో సాధ్యమైనదే అని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శనివారం ఉదయం రాజంపేట పట్టణం, ఎన్టీఆర్ సర్కిల్ నందు ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా బిజెపి - జనసేన ముఖ్య నాయకులతో కలిసి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అక్కడే పేదల కోసం ఏర్పాటు చేసిన అల్పాహారం ప్రారంభించి,ప్రభుత్వ ఆసుపత్రి నందు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పండ్లు పంపిణీ అయన చేశారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు లోని కళాత్మక దృక్పథం, నైపుణ్యం కష్టపడి పనిచేసే తత్వంలో ఏ మాత్రం మార్పు రాలేదు.నిత్యం ప్రజల గురించి ఆలోచిస్తూ ఇంతకంటే గొప్పగా ఎలా చేయాలి అని అన్వేషిస్తూ ప్రతి అడుగులో ప్రజాభిమానాన్ని చూడకుండా ఎన్టీఆర్ జీవితం నుంచి యువత తెలుసుకోవలసింది, నేర్చుకోవాల్సింది ఎంతో ఉందన్నారు. ప్రజలే దేవుళ్ళు - సమాజమే దేవాలయం అనే విధంగా వారు ఇచ్చిన ప్రజాస్వామ్య నిర్వచనం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి మంత్రంగా నిలిచిందన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం 40 ఏళ్ల క్రితం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి సంక్షేమ ఆధ్వర్యంలో ఎన్టీఆర్గా నిలిచారని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కే కాదు, దేశానికే సంక్షేమాన్ని పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్, కిలో రెండు రూపాయలకే బియ్యం,పేదలకు జనతా వస్త్రాల పథకం,మహిళలకు ఆస్తులు సమాన హక్కు కల్పిస్తూ,రైతులకు రూ. 50 లకే హార్స్ పవర్ ఇవ్వడంతోపాటు వృద్ధాప్య పింఛన్ ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో కొలువయ్యారన్నారు.ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దెపల్లి ప్రతాప్ రాజు,బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మండల అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ చౌదరి,మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు, కూచివారిపల్లె మాజీ సర్పంచ్ టెక్సమో మల్లికార్జున నాయుడు, కౌన్సిలర్లు పసుపులేటి సుధాకర్,రాజేష్ ఆచారి మహిళా పార్లమెంటు అధ్యక్షురాలు అనసూయ దేవి,పట్టణ ప్రధాన కార్యదర్శి అబూబకర్, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు,నీటి సంఘం అధ్యక్షులు నాగేశ్వర నాయుడు,ఎంపీటీసీ కేశవ, డాక్టర్ వెంకటేశ్వరరాజు, తాళ్ల పాక రామ గోవిందరాజు, చెర్లోపల్లి విజయ్ కుమార్ రాజు, దగ్గుబాటి వెంకటేశ్వర నాయుడు,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మందా శ్రీనివాసులు, ముల్లగూరి సుబ్రహ్మణ్యం, మైనారిటీ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్కే కరీమ్,తెలుగు యువత రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి రేవూరి నరసింహ,తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి సింగన పరశురాం నాయుడు,సూర్యనారాయణ రాజు,వెంకట సుబ్బరాజు, మల్లికార్జున రాజు, పట్టణ ఎస్సీ సెల్ నాయకులు జడ శివకుమార్,మాజీ మండల అధ్యక్షులు కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ రాజు,ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

# ప్రత్యేక అలంకారములో దర్శనమిచ్చిన నరసింహ స్వామి..!





బద్వేల్, మేజర్‌న్యూస్ : కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలోని వల్లేరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం నందు పుష్య మాసం ఆరంభంతో మూడవ శనివారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజ అలంకారంలో దర్శనమిచ్చాడు. స్వామి వారిని సూర్యోదయపురం నుంచి పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో వేద పండితులు పుష్య మాసం మూడవ శనివారం సందర్భంగా స్వామి వారికి వేకువ జాము నుంచి అభిషేకాలు నిర్వహించారు. స్వామివారి అభిషేకం కార్యక్రమాన్ని చుట్టుపక్కల భక్తులుఅధిక సంఖ్యలో పాల్గొని అభిషేక కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమాన్ని సుదూర ప్రాంతంలో ఉన్న పలువురు ప్రముఖులకు వీడియో కాల్ ద్వారా స్వామి వారి అభిషేక కార్యక్రమాన్నిదర్శించుకున్నారు, అనంతరం స్వామివారిని ఇతరకాల పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు.తదుపరి ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ 22 వ తేదీన బుధవారం రోజు స్వామి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామి గారికి ప్రత్యేక అభిషేకం కలదు కానీ ఈ అభిషేకంలో పాల్గొనదల్చిన భక్తులు సూర్యోదయ పూర్వం ఉదయం 5:30 గంటలు చేరుకోవాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు, స్వాతి నక్షత్రంలో స్వామివారి అభిషేకంలో పాల్గొనడం దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు, ఋణ బాధలు తొలగిపోతాయని మనసు మమత మనశాంతి ప్రశాంతత ఉంటుందని ప్రగాఢ నమ్మకం,వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించి,అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది అన్నదాన కార్యక్రమం కు సహకరించిన వారు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొనడం జరిగినది.

# కమలాపురంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్




కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం పట్టణ పరిధి నందు నగర పంచాయతీ వారి ఆధ్వర్యంలో "స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్" కార్యక్రమం నిర్వహించాని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథం తెలిపారు. శనివారం పట్టణంలో పలు ప్రాంతాలలో చెత్త కుప్పలను తొలగించి ఆ ప్రదేశంలో రంగురంగుల ముగ్గులు వేసి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. పట్టణంలోని కాలువలోని పూడికతీత పనులను జెసిబి ద్వారా నిర్వహించారు, వాటర్ ట్యాంకర్ శుభ్రపరిచారు, క్రాస్ రోడ్డు వద్ద మానవహారం ఏర్పరిచి స్వచ్ఛ సర్వేశ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మార్పురి మేరీ పాల్గొని మాట్లాడుతూ పట్టణ ప్రజలు పారిశుధ్య ప్రమాణాలను పాటించాలని వీధులలో కాలువల్లో చెత్తను పారే వేయకుండా వారి ఇంటి వద్దకు వచ్చే మునిసిపల్ వాహనమునకు అందించాలని కోరారు. కమిషనర్ జగన్నాథం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కమలాపురం నగర పంచాయతీలో అన్ని వార్డులను శుభ్రపరచ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిల్ సభ్యుడు బాబుల్ , మెప్మా ఆర్పీలు, సి ఓ లు లావణ్య, ప్రజ్యోత్, శానిటరీ ఇన్స్పెక్టర్ బాల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమన్ని విజయవంతం చేయాలి

### మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



బద్వేల్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం బద్వేల్ పురపాలక సంఘం పరిధిలోని ప్రజలు విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు.స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారంబద్వేల్ పురపాలక సంఘం పరిధిలోని కూరగాయల మార్కెట్, బస్ స్టాండ్, రెవెన్యు డివిజనల్ ఆఫీసు, చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో కార్మికులు ప్రజలు స్వచ్ఛందంగా కార్యక్రమంలో పాల్గొని చెత్త శుభ్రం చేయడం అనంతరం మున్సిపల్ సిబ్బందికాలువలలో పూడిక తీసి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమాన్ని పట్టణంలోని ప్రజలు విజయవంతం చేయాలంటు పట్టట ప్రధాన రహదారులు వెంబడి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాలుగు రోడ్ల మానవహారం ప్రజలకు స్వచ్ఛథ ఆంధ్ర స్వచ్ఛ దివాస్నుప కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు నినాదాలు చేశారు. అనంతరంగ్యాంగ్ స్వీపింగ్ కార్మికులు ప్రజలచే ప్రతిజ్ఞకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ పురపాలక సంఘంలోని విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్యదర్శులు పురపాలక సిబ్బంది, ప్రజా రోగ్య సిబ్బంది కూరగాయల వ్యాపారస్తులుస్వచ్ఛంద సంస్థలు పురప్రజలు పాల్గొన్నారు.

# ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు: వ్యక్తికి మృతి



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : పెండ్లిమర్రి మండలం, మిట్టమీద పల్లె గ్రామానికి చెందిన బాదుల్లా పరుపులు అమ్ముకుంటూ, కుట్టుకుంటూ గత 40 సంవత్సరాలుగా చుట్టుపక్కల ప్రాంతాల్లో సుపరిచితుడు. తన రోజువారి పని నిమిత్తం వ్యాపారం చేసుకుని తన ఆటోలో జంగం రెడ్డిపల్లి, రంపతాడు రహదారి నుండి పులివెందుల, కడప మెయిన్ రోడ్డు ఎక్కుతుండగా పులివెందుల నుండి కడపకు వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో ఆటో పల్టీలు కొట్టి అందులో ఉన్న బాదుల్లా కుతీవ్ర గాయాలు పాలవటంతో హుటాహుటిన కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించటం, అక్కడి డాక్టర్లు పరిస్థితిని గమనించి తిరుపతికి తీసుకెళ్ళమని సూచించారు. తీవ్ర గాయాల పాలైన పరుపుల బాదుల్లా ఆరున్నర ప్రాంతంలో మరణించినట్లు సమాచారం.

# యుగ పురుషుడు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు బ్రెడ్ పంపిణీ
### మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వరరెడ్డి



వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు యుగపురుషుడు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, టిడిపి నాయకులతో కలిసి పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసిన వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వరరెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజమే దేవాలయం అంటూ నిరుపేదల కుటుంబాలలో వెలుగులు నింపిన మహా నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కొనియాడారు, పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు రూపకల్పన చేసి ప్రజలే నా దేవుళ్ళు అంటూ ప్రజల కోసం నిలబడిన గొప్ప వ్యక్తి అన్నారు, యుగపురుషుడు విశ్వవిఖ్యత నట సార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావుకు సంతాపం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్నలక్ష్మి, మండల కార్యనిర్వా కార్యదర్శి ఎల్లప్ప గారి రామచంద్రారెడ్డి, దిగువపల్లి టిడిపి నాయకుడు మదన్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి, పుత్తా ఈశ్వర్ రెడ్డి, మామిళ్ళ చెన్నారెడ్డి, కడప పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శ వెంకట సుబ్బరాయుడు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దూరి సురేష్, ఇసుకపల్లి టిడిపి నాయకుడు చిలుమూరు వెంకటసుబ్బారెడ్డి, ఓబులేష్ యాదవ్, టిడిపి నాయకులు పాల్గొన్నారు..

## చలన చిత్ర రంగంలో ధృవతార ఎన్టీఆర్



వేంపల్లె, మేజర్‌న్యూస్ : తెలుగు చలన చిత్ర వినీలాకాశంలో, రాజకీయ రంగంలో నందమూరి తారక రామారావు ఒక ధృవతారని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ లు అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి టిడిపి నేతలతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. బడుగు,బలహీన వర్గాల వారికి కూడు, గూడు, గుడ్డ అందించిన అసలైన ప్రజాస్వామ్య ప్రవక్త ఎన్టీఆర్ అని శ్లాఘించారు. సమాజమే దేవాలయం, సామాన్య మానవుడే దేవుడు, ఆ దేవునికి నైవేద్యం సమర్పించడమే నా సిద్ధాంతం అని చెప్పిన నూతన సిద్ధాంత కర్త అన్నారు. తెలుగు భాష పునరుజ్జీవనానికి కృషిచేసిన అసలైన తెలుగు బిడ్డ అన్నారు. తెలుగు గంగ, గాలేరు – నగరి, హంద్రీ, స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాల స్వామి రెడ్డి, రామగంగిరెడ్డి, వెంకటస్వామి, పి.పి చంద్రయుడు, పసుపులేటి వీరభద్ర, షేక్ మొహమ్మద్, మడక శ్రీనివాసులు, దక్క రమేష్, పూల బక్షు బాబు, షరీఫ్. యుగంధర్, షేక్ ఫయాజ్, డీలర్ ఈశ్వరయ్య, డాక్టర్ కరి ముల్లా, మొదలగు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్.టి.ఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన తులసి రెడ్డి దంపతులు



వేంపల్లె, మేజర్‌న్యూస్ : స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతిని శనివారం వేంపల్లి లో తులసి రెడ్డి దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ యన్టీఆర్ కారణజన్ముడు, యుగ పురుషుడని కొనియాడారు.తెలుగు చలన చిత్ర వినీలాకాశంలో, రాజకీయ రంగంలో ఆయన ఒక ధృవతార అన్నారు. బడుగు, బలహీన వర్గాల వారికి కూడు,గూడు,గుడ్డ అందించిన అసలైన ప్రజాస్వామ్య ప్రవక్త అని శ్లాఘించారు.సమాజమే దేవాలయం,సామాన్య మానవుడే దేవుడు,ఆ దేవునికి నైవేద్యం సమర్పించడమే నా సిద్ధాంతం అని చెప్పిన నూతన సిద్ధాంత కర్త. తెలుగు భాష పునరుజ్జీవనానికి కృషిచేసిన అసలైన తెలుగు బిడ్డ.తెలుగు గంగ, గాలేరు – నగరి, హంద్రీ–నీవా వంటి ప్రాజెక్టులు యన్టీఆర్ మానస పుత్రికలు. యన్టీఆర్ జీవితం ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి కొనియాడారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ పై అవగాహన ర్యాలీ



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : పెండ్లిమర్రి పురవీధుల్లో ఎంపీడీవో జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయం ఉద్యోగులు గ్రామ సర్పంచ్ నాగ మల్లారెడ్డి పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీపతి టిడిపి మండల నాయకుడు ఎస్పీ గంగిరెడ్డి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ కార్యక్రమం మానవహారం ప్రతిజ్ఞ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పెండ్లి మర్రి మండలాన్ని శుభ్రంగా ఉంచేందుకు ప్రజలందరూ తమ ఇంటి ఆవసాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు ఎక్కడ మురికినీరు నిల్వ ఉండకుండా శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి శివరాం రెడ్డి, వి ఆర్ ఇంజనీర్స్ రహమతుల్లా, సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి జాతీయకరణ లక్ష్యాలను కొనసాగించాలి

### జనవరి 20 బిగ్ బిజినెస్‌డే పిలుపును జయప్రదం చేద్దాం
### ఎల్ఐసి ఉద్యోగుల సంఘం

కడప సిటీ, మేజర్‌న్యూస్ : ఎల్ఐసి జాతీయకరణ లక్ష్యాలను కొనసాగించే చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప లిడివిజన్ అధ్యక్షులు అవధానం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎ.రఘునాథ రెడ్డి, శ్రామిక మహిళా కన్వీనర్ పి.వసుప్రదలు డిమాండ్ చేశారు. జనవరి 19న ఎల్ఐసి జాతీయకరణ జరిగి 69 సంవత్సరాలు పూర్తవుతుందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. 245 ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల మోసాల నుంచి ప్రజలను కాపాడేందుకే వాటి స్థానంలో ఒక ప్రభుత్వ రంగ సంస్థగా ఎల్ఐసిని ఏర్పాటు చేశారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగ ఎల్ఐసిని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన బాధ్యత కేంద్రంలోని ప్రభుత్వంపై ఉందని అన్నారు. జనవరి 20 బిగ్ బిజినెస్ డే పిలుపును జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## 104 వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి



తొండూరు, మేజర్‌న్యూస్: తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని కృష్ణంగారిపల్లి పల్లి గ్రామము నందు డాక్టర్ ఆరిపుల్లా గారి ఆధ్వర్యంలో 104 వైద్య సేవలు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ రకాల జబ్బులకు ఉచితంగా చికిత్స అందించారు. రక్తపోటు, మధుమేహం వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి నెలకు అవసరమయిన మందులు ఉచితంగా అందచేసారు. అలాగే ప్రతినెల మూడవ శనివారము ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో భాగంగా ప్రతి గ్రామం పరిశ్రుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను నిర్దేశించిన ప్రదేశంలో వేయాలని, మురుగు నీరు లేకుండా చేసుకోవాలని,బహిరంగ మలవిసర్జన చేయకూడదని. మరుగుదొడ్లు వాడాలని, మంచి నీటిని వృధా చేయరాదని, పరిశుభ్రమైన గ్రామమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మరియు ఇనగలూరు గ్రామంలో లో జరిగిన వ్యాధినిరోధక టీకాలు. అసంక్రమణ వ్యాధులైన్ రక్తపోటు, మధుమేహం,క్యాన్సర్ కేసులను గుర్తించుటకు చేయు ఇంటింటి సర్వే కార్యక్రమం హెల్త్ ఎడ్యుకేటర్ తనిఖీ చేసారు. ఈ కార్య క్రమము లో హెల్త్ ప్రొవైడర్ సాయి దివ్య, ఆరోగ్య కార్యకర్తలు కేశమ్మ, దీవెనమ్మ, గౌరీ, ఆశా కార్యకర్తలు సరోజమ్మ,రమాదేవి,వరలక్ష్మి పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీత్యాగరాజస్వామి గ్రామోత్సవం



పులివెందుల, మేజర్‌న్యూస్ : సంగీత విద్వాంసుడు శ్రీత్యాగరాజస్వామి ఆరాధన సందర్భంగా పులివెందుల పట్టణంలో గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. శనివారం నాయీ బ్రాహ్మణులు ప్రత్యేక పల్లకిని ఏర్పాటు చేసి అందులో త్యాగరాజస్వామి చిత్ర పటాన్ని ఉంచి మంగళ వాయిద్యాలతో వీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ గ్రామోత్సవం స్థానిక తూర్పు ఆంజనేయస్వామి ఆలయం వరకు సాగింది. ఆనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏడాది శ్రీత్యాగరాజస్వామి ఆరాధన ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో అభివృద్ధి పనులు అభినందనీయం



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీంబ్రహ్మేంద్రస్వామి మఠంలో గత మూడు సంవత్సరాలుగా దేవదాయ శాఖ ఆధీనంలో చేసిన అభివృద్ధి పనులను పరిశీలించిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గోకర్ణ శ్రీనివాస్ శుక్రవారం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీతో కలిసి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో ప్రహరీ గోడ, కళ్యాణకట్ట, డార్మెంట్స్, కళ్యాణ మండపం, పార్కు, క్యూలైన్ అన్నదాన ప్రసాదశాల, ఆలయ పరిసర ప్రాంతాలలో ఐమాస్ లైట్లు ఆలయ ప్రాంగణంలోఫ్లోరింగ్, శ్రీ కనుమ పోలేరమ్మ గుడి లను అక్కడ ప్రహరీ గోడ, నీళ్లట్యాంకు, షాపింగ్ కాంప్లెక్స్, గుడి వద్ద ఆర్చి, పోలేరమ్మ గుడి ఇరువైపులా రేకుల షెడ్డు, గెస్ట్ హౌస్, ఫ్లోరింగ్, పరిశీలించారు. గతంలో కన్నా ఇప్పుడు చాలా అభివృద్ధి పనులు జరిగాయని అలాగే దేవస్థానం గతంలో కన్నా ఇప్పుడు ఇంకా ఆదాయం పెంచారని ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీని అభినందించారు. నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. దేవస్థానం అభివృద్ధి పనులకు నా వంతు సహాయం చేస్తానని ఆయన అన్నారు. అలాగే షాపులో ఉన్నవారు మేమే స్వచ్ఛందంగా తొలగించుకొని రేకుల షెడ్లు నిర్మించుకున్నామని షాప్ వాళ్లు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. జగద్గురు శ్రీమద్వి విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వంశస్తుల సమాధులు పరిశీలించారు. భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు సమాధులు సురక్షితంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. విరిగా స్వర్ణకార సంఘం కర్రీ వేణుమాధవ్ కూడా పరిశీలించారు. అభివృద్ధి పనుల పైన సంతృప్తి వ్యక్తం చేశారు. ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీని అభినందించారు.ఆయన వెంట దేవస్థానం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి , శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఎనిమిదవ తరం మనవళ్ళు పూర్వపు మఠాధిపతి కుమారులు శ్రీ వీరభద్ర స్వామి, శ్రీ వీరం బోట్లయ్య స్వామి శ్రీ దత్తాత్రేయ స్వామి, స్థానికులు ఉన్నారు.

## ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



లింగాల మేజర్ న్యూస్ : లింగాల మండలంలోని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఎప్పటికప్పుడు సూర్య దినపత్రికలో వార్తలు ప్రచురిస్తూ పాఠకుల ఆదరణ అభిమానాలు పొందిన సూర్య నేటి దినపత్రిక ముందుంది అన్నారు. సూర్య నేటి దినపత్రిక 2025 నూతన క్యాలెండర్ ను ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి,న్ ఫ్ ఏ నరసింహారెడ్డి, పి ర్ పి,జయ నాయక్, వారి సిబ్బందితో కలిసి సూర్య నేటి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు.న్ ఫ్ ఏ, నరసింరెడ్డి, మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుక వెళ్లడమే కాకుండా ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుక వెళుతుందన్నారు. సంచలన కథనాలు, సమాజాన్ని చైతన్య పరిచే కథనాలు ఎన్నో ప్రచురిస్తూ సూర్య నేటి దినపత్రిక ముందుందన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుధ్యాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలి
## ఎంపిడిఓ కుళాయమ్మ



వేంపల్లె, మేజర్‌న్యూస్: పారిశుధ్యాన్ని ప్రతి ఒక్కరూ పాటించి మండలాన్ని ఆదర్శంగా నిలిపేందుకు అందరూ సహకరించాలని ఎంపిడిఓ కుళాయమ్మ పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలోని పురవీధుల గుండా స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లె ప్రాంతాల్లోని ప్రజలు తమ ప్రాంతాలను పరిశుధ్యంగా ఉంచుకోవాలని చెప్పారు. ప్రతి గ్రామంలో కూడ పరిశుభ్రత అనేది ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరిశుభ్రత అనేది ఉంటే రోగాలు కూడ మన దరికి చేరవన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రతను పాటించాలని కోరారు. అనంతరం గ్రామంలోని ఆయా కూడ కూడళ్లలో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్డి మల్లికార్జున రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి, సచివాలయ కార్యదర్శులు కోండయ్య, వర ప్రసాద్ రెడ్డి, వెంకట ప్రసాద్‌తో పాటు పంచాయతీ కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

# షేక్ హసన్ బాషా మృతి పార్టీకి తీరని లోటు
## వైఎస్ఆర్సీపీ నాయకులు

### షేక్ హసన్ బాషా కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటాం



వేముల, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సీపీ సీనియర్ కార్యకర్త షేక్ హసన్ బాషా మృతి ఎంతో బాధాకరం అని,ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివ రెడ్డి,వేముల జడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పీసీబీ సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి లు అన్నారు.శుక్రవారం అర్ధరాత్రి గుండె పోటుతో షేక్ హసన్ బాషా మృతి చెందడం తో విశయం తెలుసుకున్న వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివ రెడ్డి,వేముల జడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పీసీబీ సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి లు శనివారం ఉదయం షేక్ హసన్ బాషా మృత దేహం కి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ షేక్ హసన్ బాషా పార్టీలో సీనియర్ కార్యకర్త అని ముస్లిం మైనారిటీ కి చెందిన ఒక మంచి కార్యకర్తను పార్టీ కోల్పోయింది అని,ఆయన మృతి పార్టీ కి తీరని లోటు అని వారు అన్నారు,ఆయన కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో, చల్లా శివరామ కృష్ణయ్య, ఇమ్రాన్ భాష,ఖలీల్, మున్నీరు, సోహైల్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ఘనంగా టిడిపి యువనేత సూరి పుట్టిన రోజు వేడుకలు



వేంపల్లె మేజర్‌న్యూస్ : వేంపల్లె లో ఘనంగా టిడిపి నేత సింగారెడ్డి రజనికాంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. శనివారం టిడిపి నేత రజనీకాంత్ రెడ్డి పుట్టిన రోజు కావడంతో ఆయన అభిమానులు, స్నేహితులు కలిసి ఎంఎస్ పుట్ వేర్ షాపులో కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని పుట్టిన రోజు వేడుకలను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు, అభిమానులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాకు నూతన అధ్యక్ష, కార్యదర్శులు ఏకగ్రీవఎన్నిక



కడప, మేజర్‌న్యూస్ : కడప జిల్లా ఎర్రగుంట్ల మండలంలో ఏపీ రాష్ట్ర మాల మహానాడు (జాకట విజయ్ శేఖర్ వర్గం) జమ్మలమడుగు తాలూకా యూత్ అధ్యక్షులు జె.దీపక్ ఆధ్వర్యంలో అమోఘ రెస్టారెంట్ నందు రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ్ శేఖర్, నంద్యాల జిల్లా అధ్యక్షులుగా బండి విజయ్‌ని నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజేష్‌ని ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకోవడం జరిగిందన్నారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోఉన్న మండలాలలో గ్రామాలలో కమిటీలు వేసి సంఘాన్ని బలపితం చేయాలని సూచించారు మరి అదేవిధంగా తెలుగు రాష్ట్రాల్లో వున్నా మాలంతా ఏకమై ఎస్సీ వర్గీకరణ విషయంలో అందరం కలిసికట్టుగా పోరాడాలని నిర్లక్ష్యంగా ఉంటే మన జాతి భావితరాలకు భవిష్యత్తు ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెంచుల డేవిడ్ సత్యరాజు, టీ.జయరాజు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి జిల్లా సెక్రెటరీగా తోట నాగేశ్వరరావు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా తోట నాగేశ్వరరావులో నియమించడం జరిగింది. ఈ సందర్భంగా పోరుమామిళ్లలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో సత్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి ఈ పదవిని అప్పగించిన ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి , ఎమ్మెల్యే సుధమ్మ, నియోజకవర్గం యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి , ఎంపీ అవినాష్ రెడ్డి , లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేలు మున్సిపల్ పట్టణ అధ్యక్షులు సుందర్ రామిరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సింగనమల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ సత్యనారాయణ, మున్సిపాలిటీ జేఏసీ కన్వీనర్ యద్దారెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ కార్యక్రమాల్లో పాల్గొన్న సర్పంచ్ రమణారెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పోరుమామిళ్ల మండలం టేకురుపేట పంచాయతీలోని చర్చ్, జడ్పి ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న చెత్తకుప్పలను సర్పంచ్ రమణారెడ్డి జెసిబి, డోజర్లతో తొలగించారు. పంచాయతీ కార్యదర్శి రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో చెత్త కుప్పలను తొలగించడంతో పాటు వీధులను శుభ్రం చేశారు. మండలంలోని 17 పంచాయతీల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమములో భాగముగా శానిటేషన్ కార్యక్రమాలను చేప ట్టారు. మండల అధికారులు వీటిని పర్యవేక్షించారు. ప్రతి మూడో శనివారం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాలను చేపడతామని ఎంపీడీవో రమణారెడ్డి చెప్పారు.

# కలసపాడులో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది మరియు ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం తో నిర్వహించడం జరిగింది.కలసపాడు హెడ్ క్వార్టర్ పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ మహబూబ్ బీ , ఈఓపిఆర్‌డి మురళి మోహన్ పంచాయతీ కార్యదర్శి రవీంద్ర రెడ్డి పాల్గొన్నారు. అధికారులు పిల్లలతో మానవహారంగా నిలబడి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేపించి పారిశుద్ధ్య నిర్వహణ గురించి ప్రజలకు అవగాహన కలిగించారు.ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటూ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేయటం జరిగింది. పరిసరాల శుభ్రత ద్వారానే వ్యాధులు రాకుండా నివారించు కోవచ్చని అధికారులు ప్రజలకు తెలియజేశారు. ఇకనుండి నెలలో ప్రతీ 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛ దివస్‌లి కార్యక్రమంను అన్ని పంచాయతీలలో నిర్వహించి పారిశుధ్య పనులను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.అలాగే ప్రభుత్వ సూచనల మేరకు స్వచ్ఛ ఆంధ్ర– స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కలసపాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ లలో చెత్త దిబ్బలను తొలగించి బ్లీచింగ్ పొడిని చల్లడం జరిగింది. ఓహెచ్ఎస్ఆర్, జిఎల్ఎస్ఆర్‌లను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయడం జరిగింది. మురుగు కాల్వలను శుభ్రం చేయించడం జరిగింది . అన్ని గ్రామ పంచాయతీ లలో పారిశుధ్యం గురించి ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది. ఎంపీడీవో మహబూబ్ బీ తెలిపారు.

# చెన్నూరులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ అవగాహనా ర్యాలీ




చెన్నూరు, మేజర్‌న్యూస్: మండలములోని అన్ని గ్రామ పంచాయతీలలో మండల విస్తరణ అధికారి జి.సురేష్ బాబు పర్యవేక్షణలో స్వచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛ దివాస్ కార్యక్రమములో భాగంగా అవగాహనా ర్యాలీ నిర్వహించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.కిరణ్ మోహన్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్,పంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో ఆయా గ్రామపంచాయతీలో ఉన్న వ్యర్థాలను తొలగించడం, మురుగు కాలువలో పూడికతీత, మంచినీటి ట్యాంకులను పరిశుభ్రంగా చేయడం వ్యర్థ నీటిని రోడ్లపైకి వదలకుండా చేయాలనీ అవగాహన కల్పించడం,అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను గుర్తించి వాటిని శుభ్రపరచడం,రోడ్లకు ఇరువైపులా అడ్డంగా పెరిగిన కంప చెట్ల తొలగింపు ఎక్కడ నీటి నిల్వలు లేకుండా చేయడము ప్రతి ప్రభుత్వ భవనాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.అలాగే వీటితోపాటు పైన తెలిపిన కార్యక్రమాలలో ప్రజలను మమేకం చేయడం వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం తోపాటు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం వల్ల గ్రామపంచాయతీని ఆరోగ్యకరమైన పంచాయతీగా తీర్చిదిద్దుకోవాలని అన్ని గ్రామ పంచాయతీల ప్రజలకు అవగాహన ర్యాలీలు నిర్వహించడం జరిగిందన్నారు.అలాగే రైతులకు పాడి రైతులకు అవగాహన కల్పించి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞ చేపించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,ఈఓపిఆర్డి సురేష్ బాబు,ఆయా సర్పంచ్లు,పంచాయతీ కార్యదర్శులు,మండల స్థాయి అధికారులు,గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

# మైదుకూరు అభివృద్ధికి కృషి

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



మైదుకూరు, మేజర్‌న్యూస్ : తెలుగు జాతి ఆత్మగౌరవం, బడుగు బలహీనర్గాలకు చెరగని ధైర్యం నందమూరి తారక రామా రావు అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఎన్టీఆర్ 29 వర్ధంతి మైదుకూరులో జరగడం మీ అదృష్టమన్నారు. శనివారం కెఎస్‌పి కన్వెషన్ హాలులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రోజు ఆయన ఇచ్చిన ఫించన్ 35 రూపాయలు.. నుండి నేడు 4 వేల రూపాయలకు చేరుకుందన్నారు. ఆనాడు ఆయన పేదలపై చూపి చొరవ వెలకట్టలేనిదన్నారు. నందమూరి తారక రామారావు ఒక స్ఫూర్తి.. ఆదర్శం..ఒక రైతు కుటుంబంలో జన్మించిన వ్యక్తి అంచలంచెలుగా ఎదిగాడన్నారు. అటువంటి మహానేత మళ్ళీ పుట్టడన్నారు. ఒకప్పుడు రాయల సీమ రతనాల సీమ..అనంతపురం జిల్లా ఎడారిగా మరుతుండగా కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి పనులు చేశామన్నారు. కడప జిల్లాలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని.కడప జిల్లాకు అన్ని విధాలా సహకరిస్తానని మాట ఇస్తున్నానన్నారు. రాయల సీమ రైతులకు డ్రిప్ ఇరిగేషన్ ఇస్తున్నామన్నారు.రాయల

### సీమ రైతాంగం మీసాలు తిప్పే రోజు వస్తుంది...

రాయల సీమలో ముఠా కక్షలు వుండేవి..వాటిని అణచి వేసింది తెలుగు దేశం పార్టీనేనని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు నీరు సముద్రంలోకి వెళ్ళినాయి.. వాటిని తెలుగు దేశం పార్టీ ఆపిందన్నారు. రెండు సంవత్సరాల్లో పోలవరం నిర్మాణం చేపట్టి తీరుతామన్నారు. ఎన్టీఆర్ జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టులకు నీరు అందిస్తామన్నారు. నేను కూడా రాయలసీమలోనే పుట్టాను...కరువు రాయలసీమపై భాధ్యత తీసుకుంటానన్నారు. కడప జిల్లా కొప్పర్తి అభివృద్ధికి 2300 కోట్ల రూపాయలు రుణాలు అందిచ్చామన్నారు. కొప్పర్తికి పారిశ్రామికంగా ఆదుకొని ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. 250 కోట్ల రూపాయలతో విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రపంచంలో అందమైన పర్యాటక ప్రాంతం గండికోట..కేంద్ర 80 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించిందన్నారు. గండికోటను ప్రపంచంలో 10వ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామన్నారు. మొన్న ఎన్నికల్లో 93 శాతం సీట్లు మనమే గెలిచామన్నారు. ఎన్నడూ గెలువని రీతిలో మనం విజయం సాధించామన్నారు. కడప పార్లమెంటు కూడా మనమే గెలవాలి... రానున్న ఎన్నికలలో కష్టపడదామన్నారు. ఇంకొంచం కష్టపడి వుంటే ఆ 25సీట్లు కూడా గెలిచే వాళ్ళం..వెంటిలేటర్ పై వున్న రాష్ట్రాన్ని కాపాఢామన్నారు. అనంతరం పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ వదర్ధంతి కార్యక్రమంటో మాట్లాడుతూ పార్టీలోని యువతకు భరోసా ఇవ్వాలంటే నారా లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలని కోరారు. ఇంచార్జి మంత్రి సవిత, ఎమ్మెల్సీ రామ్ భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, కర్నూల్, కడప రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ కుమార్, ఇంచార్జ ఎస్పీ విద్యా సాగర్ నాయుడు, జేసి అదితి సింగ్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, మైదుకూరు పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, ధనపాల జగన్ తదితర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# కమలాపురంలో తాగునీటి కష్టాలు

## మహిళలు ఖాళీ బిందెలతో నిరసన



కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం నగర పంచాయతీ పరిధిలో అప్పాయపల్లి (గడ్డమీద) ఎస్సీ కాలనీలో నీటి కష్టాలు అప్పుడే మొదలయ్యాయి నగర పంచాయతీ పరిధిలో అప్పాయపల్లి ఎస్సీ కాలనీలో గత నాలుగు రోజుల నుంచి తాగునీరు రాలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. నీరు ఇవ్వాలంటూ కాళీ బిందెలతో నిరసన తెలిపారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. నాలుగు రోజుల నుంచి మా కాలనీకి తాగునీరు లేక పిల్లలు, పెద్దలు అందరం అవస్థ పడుతున్నామని గ్రామస్తులు వాపోయారు. గత నాలుగు రోజుల నుంచి నీరు రాకపోతే మా పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు చుట్టుపక్కల కాలనీలకు నీళ్ల వస్తున్నాయని మా కాలనీకి మాత్రమే నీళ్ల రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు జనవరి నెలలోనే ఇలా ఉంటే ఏప్రిల్ మే నెలలో ఎలా ఉంటుందో మాకు ఇప్పుడే అర్థం అవుతుందని తెలిపారు నగర పంచాయతీ సిబ్బంది పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని అన్ని కాలనీలకు నీళ్ల వచ్చేటప్పుడు మా కాలనీకి నీరు మాత్రం ఎందుకు రాలేదని ఎక్కడ సమస్య ఉందో పరిష్కరించాలని బాధ్యత అధికారులపై ఉందన్నారు నీరు రాకపోతే నగర పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతామని అధికారులు త్వరగా స్పందించి చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరారు.

# సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు ఎన్టీఆర్ నినాదం

## ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం మేజర్‌న్యూస్: సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది... నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది...స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త...స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఆయన తెలిపారు సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో... "అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం" అని నిరూపించిన మాననీయులు ఎన్టీఆర్ అని కొనియాడారు ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందాం. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని ఆయన తెలిపారు...తెలుగు జాతిని నెంబర్ వన్ చేసేందుకు కంకణబద్ధులై ఉన్నామని తెలుపుతు ఆ యుగ పురుషునికి ఘన నివాళి అర్పిద్దాం అన్నారు .నటనలో ప్రయోగాలు చేసిన నటన ప్రావీణ్యుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. నందమూరి తారక రామారావు విప్ల వాన్ని తీసుకొచ్చారన్నారు. కష్టజీవుల కన్నీళ్లు, అన్నా ర్తుల ఆకలి నుంచే టీడీపీ పుట్టిందని గుర్తు చేశారు. పేదలకు ఉపయోగపడే పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారని తెలిపారు ఎన్టీఆర్ లాంటి వారికి మరణం ఉండదని స్పష్టం చేశారు. కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టింది. పేదలకు ఉపయోగపడే పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీని స్థాపించారని అన్నారు. 9 నెలల్లోనే తెలుగు ప్రజలు ఎన్టీఆర్‌ను సీఎం చేశారని గుర్తు చేశారు. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒకటేనని ఎన్టీఆర్ చాటారని తెలిపారు. అలాంటి మహానుభావుని వర్ధంతి ఘనంగా నిర్వహించాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వాసుదేవ రెడ్డి మండల కన్వీనర్ రాఘవరెడ్డి ఖాదర్ బాషా కంకర సుబ్బారెడ్డి దివాకర్ రెడ్డి సూర్య సుబ్బారెడ్డి మస్తానయ్య చిన్న కృష్ణారెడ్డి ప్రసాద్ రెడ్డి వాసు ప్రభాకర్ రెడ్డి ఓబయ్య ప్రభాకర్ రెడ్డి గంగాధర్ రెడ్డి శివ మోహన్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి సిసి రోడ్లు

## సి.సి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

## తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు





సుండుపల్లె,మేజర్ న్యూస్ : పల్లె సీమల అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు పల్లె పండుగ కార్యక్రమం చేపట్టారని,పల్లె పండుగ ద్వారా గ్రామాల అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.శనివారం రాజంపేట నియోజకవర్గం,సుండుపల్లె మండలం నందు పర్యటిస్తూ సుండుపల్లె టౌన్ రామయ్య నగర్ కాలనీ,దూది మాదిగ పల్లె గ్రామాల నందు 12 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ఆదర్శవంతంగా గ్రామాలను తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామని ఈసందర్భంగా ఆయన తెలియజేశారు.అంతకుముందు గ్రామంలో పర్యటించిన ఆయనకు టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏ.ఈ జయ సూర్య,ఏపీవో మాలిక్ భాష,పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్,మండల పార్టీ అధ్యక్షులు కళ్ళె రెడ్డప్ప,మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు,బిజెపి మండల అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు సీనియర్ నాయకులు శివరామ్ నాయుడు,సుండుపల్లె బిసి టిడిపి అధ్యక్షులు బెల్లాల రమణయ్య, రాయవరం సర్పంచ్ షరీఫ్,ఐ.టిడిపి పిఎల్వి రమణ, మాలేపాటి సురేష్ నాయుడు,సురేష్,మల్లికార్జున,జనా కిరణ్,బిజెపి నాయకులు వెంకటరామరాజు సుండుపల్లె గ్రామ టిడిపి అధ్యక్షులు సుబ్బరామ అంజి పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

– కార్మిక చట్టాల రక్షణ కోసం ఉద్యమిద్దాం – ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ




**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువు మండలంలో భవన నిర్మాణ కార్మికులు శనివారం షాదీ మహల్ నందు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సాంబశివ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై, కార్మిక చట్టాల పరిరక్షణ కోసం ఉద్యమిద్దామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు.శనివారం మొలకల చెరువులో ఏఐటీయూసీ తంబళ్లపల్లి నియోజకవర్గ 6వ మహాసభల సందర్భంగా స్థానిక బస్టాండ్ నుంచి కదిరి రోడ్ షాదీ హమల్ వరకు కార్మిక ప్రదర్శన నిర్వహించి, అనంతరం షాదీ మహల్ లో సలీం భాషా అధ్యక్షతన బహిరంగ సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో మంధబలం ఉందని కార్మికులు పోరాటాలు ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు పరిచి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మికులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వరంగ పరిశ్రమలను నిర్వీర్యం చేస్తూ కారు చౌకుగా ప్రైవేటుపరం చేయడానికి పూనుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగసంస్థల పరిరక్షణకై,ధరల పెరుగుదల అరికట్టడానికై, కార్మిక వ్యతిరేక కోడ్ల రద్దుకై పోరాటాలు సాగిద్దామని కోరారు.దేశంలో రోజు రోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగాకనీసవేతనం 26వేలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్‌చేశారు.ఎన్నికలసందర్భంగా కార్మికుల ఓట్లు దండుకోవడం కోసం పాలకులు ఇస్తున్న హామీలు అమలు జరపాలని, జిల్లాలో ప్రభుత్వ రంగ పరిశ్ర మలు ఏర్పాటు చేసి, కార్మిక కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు . రోడ్డు రవాణా రంగాన్ని పరిరక్షించి, ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు కేరళ తరహా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిలు గంగాధర్, సురేష్ కుమార్, సీపీఐ మొలకల చెరువు మండల కార్యదర్శి అంజనప్ప, ఏఐటీ యూసీ తంబళ్లపల్లి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శిలు సలీం భాషా వేణు గోపాల్ రెడ్డి, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు బషీర్,షమీవుల్లా, రెడ్డి మోళాళి, అలివేలమ్మ, బాలకృష్ణ,మభ్భాషా, తదితరులు పాల్గొన్నారు

# పర్యాటకరంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ

– ఆంధ్రప్రదేశ్ టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** పర్యాటక రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు,రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని ఆంధ్రప్రదేశ్ టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ పేర్కొన్నారు.శనివారం ఆయన తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ నందు విస్తృతంగా పర్యటించారు.అంతకుముందు ఆయనకు టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఇందులో భాగంగా కొండపైన వివిధ ప్రాంతాలను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం పర్యాటక రంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు.ముఖ్యంగా అధిక ఆదాయం వస్తున్న హార్సిలీహిల్స్ లో ఇష్టానుసారం వ్యవహరించి,ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిందన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలని గణనీయంగా అభివృద్ధి చేసి, పర్యాటకులను ఆకర్షించి తద్వారా ఆదాయాన్ని పెంచే మార్గాలనుఅన్వేషిస్తోందన్నారు.త్వరలోనేహార్సిలీహిల్స్ అభివృద్ధికిప్రత్యేకకార్యాచరణ చేపట్టి,తద్వారా రూపురేఖలు మారుస్తామనిఆయనవెల్లడించారు.హార్సిలీహిల్స్ వాతావరణంఎంతోఆహ్లాదకరంగాఉందని వెల్లడించారు.

# దేశంలో సంక్షేమ పథకాలకు ఆధ్యుడు ఎన్టీఆర్



**రామాపురం మేజర్ న్యూస్:** దేశంలోనే సంక్షేమ పథకాల అమలుకు ఆధ్యుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు అని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిలేవుల రమేష్ రెడ్డి అన్నారు ఎన్టీ రామారావు26 వర్ధంతి సందర్భంగా మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు ఏం రవి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోమండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలి వద్ద శనివారం ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1983 పార్టీ స్థాపించి 9 నెలలోనే అధికారంలోకి వచ్చి పేద ప్రజలు మూడు పూటలా తిండి తినాలని ఉద్దేశంతో నాడే రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టారు జనతా వస్త్రాలు పేదలకు పక్క గృహాలు పేదవానికి తిండి గుడ్డ నీడ ఉండాలని సంకల్పంతో పథకాలు వృద్ధులకు75రు పెన్షన్ పథకం ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు అమల పరిచి భారతదేశంలోనే సంక్షేమ పథకాలకు ఆధ్యుడిగా నిలిచారన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గాలివీడు సురేందర్ రెడ్డి పప్పిరెడ్డి హరినాథ్ రెడ్డి సహదేవ రెడ్డి రాంబసి రెడ్డి ఆగ్రో వెంకటరామిరెడ్డి భవనం వెంకటరామిరెడ్డి అంగడి సుబ్బారెడ్డి ఆంజనేయులు రెడ్డి నాగిరెడ్డి దేవదర్శన్ రెడ్డి చెరువు ముందర పల్లె లక్ష్మి రెడ్డి నీలకంఠ రావు పేట ఉప సర్పంచ్ షేక్ మహబూబ్ బాషా జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు వెంకటరమణ, టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మహేష్ వెంకటసుబ్బయ్య అన్నయ్య ప్రజల నాయుడు జావీద్ పాల్గొన్నారు

# స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ పై ర్యాలీ



**రామాపురం మేజర్‌న్యూస్:** స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ పై మండల అధికారులు ర్యాలీ నిర్వహించారు ముందుగా ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో శనివారం ఎంపీడీవో జాషువా ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది ఉపాధి ఏపీవో ప్రజల ఆధ్వర్యంలో వెలుగు ఏపిఎం దేవయాని వారి కార్యాలయం సిబ్బంది కలసి మానవహారం చేపట్టి స్వచ్ఛత శుభ్రత పై ప్రతిజ్ఞ చేశారు అనంతరం ప్రభుత్వ కార్యాలయం నుండి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మన ఇంటిని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం తద్వారా మన వీధి మన గ్రామం మన మండలం, మన జిల్లా మన రాష్ట్రం పరిశుభ్రంగా ఉంటాయని స్లొగన్స్ తో ర్యాలీలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లు ఉపాధి హామీ టి ఏ లు ఎఫ్ఎలు వెలుగు సీసీ లు అన్ మ్యాటర్ లు మండల సమైక్య సభ్యులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని 13 గ్రామపంచాయతీలలో ఆయా సచివాలయాలల్లో ఎంపీడీవో ఆదేశాలతో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా చిట్లూరు గ్రామ సచివాలయంలో చిట్లూరు పంచాయతీ కార్యదర్శి ఓబులమ్మ ఆధ్వర్యంలో గ్రామ టిడిపి నాయకులు గాలివీటి సురేందర్ రెడ్డి, నాగిరెడ్డి దేవదర్శన్ రెడ్డి, భవనం వెంకటరామిరెడ్డి, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్‌మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటరమణ, సచివాలయంలో పిచ్చిముక్కలను శుభ్రం చేసి స్వచ్ఛ ఆంధ్ర పచ్చ దివాస్ పైన ప్రతిజ్ఞ చేశారు.



# ఆపదలో ఉన్న వారికి అండగా యంగ్ ఇండియా సేవా

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** ఆపదలో ఉన్న వారికి యంగ్ ఇండియా సేవాఫౌండేషన్ అండగా నిలుస్తోంది.బెంగళూరు నగరంలోని ఎం.ఎస్. రామయ్య ఆసుపత్రి నందు చికిత్స తీసుకుంటున్న ఓ మహిళకు రక్తం అవసరం ఏర్పడింది.ఈ విషయం ఫౌండేషన్ దృష్టికి రావడంతో శనివారం వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ ఆదేశాల మేరకు సభ్యులు శరత్,కార్తీక్ ఆ మహిళకు సరఫరా రక్తాన్ని అందజేశారు.దీంతో సదరు మహిళ కుటుంబ సభ్యులు యంగ్ ఇండియా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా తగాది రాజశేఖర్ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా అన్ని రకాల సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని,ఇందుకు సభ్యుల సహకారం మరువలేనిదన్నారు.



# ఎన్టీఆర్ సేవాస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలి

రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కొనసాగించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్వర్గీయ ఎన్ టి రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి మండల పరిధిలోని దిగువఅబ్బవరం గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్ టి రామారావు గతంలో రాష్ట్రానికి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివన్నారు.నేడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గంలోని ఆరు మండలాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవాస్ఫూర్తిని ప్రతి కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు పంపిణీ చేస్తామని క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షించదగ్గ వవిషయం




గోపవరం, మేజర్‌న్యూస్ సిపిఐ గోపవరం మండల సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి. వీరశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు నిన్నటి రోజున జరిగిన క్యాబినెట్ సమావేశంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి వారికి మూడు సెంటు ఇంటి స్థలం ఇస్తామని పట్టణ ప్రాంతాల్లో ఉన్నటువంటి వారికి రెండు సెంట్లు ఇళ్ల స్థలం ఇస్తామని ప్రకటించడం హర్షించ దగ్గర విషయమని ఆయన అన్నారు అయితే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) గత కొన్ని రోజులుగా చేస్తున్నపోరాట ఫలితంగానే ఈ నిర్ణయం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు తీసుకున్నారని ఇలాంటి నిర్ణయాలు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఈ రాష్ట్ర ప్రజలకు ఎన్నో నిర్ణయాలు చేయాలని అదేవిధంగా చేసిన స్థలాలలో సొంతింటి ఇంటి కలనెరవేర్చాలని ఆ స్థలాల కు హక్కులు కల్పించాలని ఇల్లు కట్టించాలని ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ఖర్చు చేయాలని ఆయన కోరారు రాబోయేటువంటి రోజులలో పట్టణ గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న అర్హులైన వారందరికీ పూర్తిస్థాయిలో స్వగృహం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన సీఎంను కోరారు గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన జగన్నా కాలనీలు నిరు ఉపయోగంగా ఉన్నాయని ఈ కూటమి ప్రభుత్వంలో అయినా కూడా అర్హులైన వారి ప్రతి ఒక్కరికి సొంతింటి కల నెరవేరేలా చూడాలని ఆయన కోరారు... ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పెంచలయ్య ఏరియా కార్యవర్గ సభ్యులు పీ.వీ రమణ నాయకులు వెంకటయ్య, ప్రభాకర్ నరసింహ, శివ ,రాజేష్ లక్ష్మయ్య సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు

## పేదవాడికి.. కూడు, గూడు, గుడ్డ ఇచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్

### చక్రాయపేట,జెడ్పిటిసి సభ్యుడు తాటిగొట్ల శివప్రసాద్ రెడ్డి



చక్రాయపేట, మేజర్‌న్యూస్ :తెలుగు వారి ఆత్మ గౌరవం తెలుగు జాతి కీర్తి కిరీటం తెలుగు జాతి పౌరుషం తెలుగు నేల గుండెల్లో ఎన్నటికీ చెదరని జ్ఞాపకం తెలుగు వారి హృదయాలలో చిరకాలం కొలువయ్యే యుగ పురుషుడు విశ్వ విఖ్యాత నందమూరి తారక రామారావు కీర్తి అజరామరం అని కొనియాడారు ఈ సందర్భంగా తెలుగు ప్రజల గుండె చప్పుడు అయిన ఎన్టీఆర్ ను గుర్తు చేసుకున్నారు.

## గండి క్షేత్రంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

### పంచముఖ ఆంజనేయ స్వామి ఆర్చి వద్ద ప్రతిజ్ఞ చేసిన ఆలయ సిబ్బంది..



చక్రాయపేట, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కండిక్షేత్రంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో భాగంగా ఆలయ పరిసర ప్రాంతాలు పాపాగ్ని నది తీరమున ఉన్నటువంటి మురికి బట్టలు ఇతర వ్యర్థ పదార్థాలను శుభ్రం చేసి ముళ్ళకంప చెట్లను నరికి వాటిని కాల్చారు. గండిలో ఎక్కడా కూడా అపరిశుభ్రంగా ఉండకూడదన్నారు. వ్యర్థాలను చెత్తకుండీలలో మాత్రమే వేయాలని ప్లాస్టిక్ వాడకాన్ని కూడా ఇప్పటికే గండి క్షేత్రంలో నిషేధించడం జరిగిందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య అన్నారు. గండి క్షేత్రంలో ఉన్న ఆంజనేయస్వామి ఆర్చి వద్ద ఆలయ సిబ్బంది కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, , మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 4వ ఎంపీటీసీ విజయ కుమారి, గురప్పల చిన్న కుమారుడు రాఘవ మరియు 16వ వార్డు బెస్తవీధికి చెందిన సచివాలయ కన్వీనర్, మాజీ వార్డు మెంబర్ బాబు (కూల్ డ్రింక్ షాప్) వారు ఇరువురు ఈనెల 9వ తేదీన అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఆ సమయంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి అందుబాటులో లేక పోయారు. అనంతరం విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వారి ఇళ్లకు వెళ్లి వారి చిత్రపటానికి పూలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి అధైర్యపడవద్దని తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయనతో పాటు బద్వేల్ నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, వైస్ ఎంపీపీ సి. భాష, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష,జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, ఎంపీటీసీ ఇషాక్, వార్డు మెంబర్లు మనీ, హుస్సేన్ పీరా, శీను, పార్టీ నాయకులు గౌస్, సయ్యద్, భాష, గురప్ప, రామకృష్ణ, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 22న కడపలో జరిగే శోభాయాత్రను విజయవంతం చేయండి

### వేంపల్లెలో పోస్టర్ల ఆవిష్కరణ



వేంపల్లి మేజర్ న్యూస్ : కడప నగరంలోని మున్సిపల్ స్టేడియంలో అయోధ్య ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల జనవరి 22వ తేది నిర్వహించే శ్రీ సీతారాముల కల్యాణోత్సవం,శోభా యాత్రను విజయవంతం చేయాలని హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు నందారపు చెన్నకృష్ణా రెడ్డి కోరారు.ఈ సందర్భంగా వేంపల్లెలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లను,కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వేంపల్లె మండల ప్రజలు,విశ్వ హిందూ పరుషత్ సభ్యులు ,హిందూ బంధువులు పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ కడప నగరంలోని అన్ని పురవీధుల్లో శ్రీ రామ మహా శోభాయాత్ర ఉంటుందని తెలిపారు. దాదాపు 50 రకాల సాంస్కృతిక కళా బృందాలతో,అతి పెద్ద భక్తి %ణజీ% సౌండ్ సిస్టమ్లతో నిర్వహించబడుతుందన్నారు.లక్షలాది మంది భక్తులతో భారతదేశ చరిత్రలో కనివినీ ఎరుగని రీతిలో జరగబోయే ఈ శోభాయాత్రకు ప్రతి హిందు హిందువు భాధ్యతాయుతంగా పాల్గొనాలని కోరారు.ఈ విన్నపాన్ని మన్నించి ఇదే ఆహ్వానంగా భావించి శ్రీరామ కార్యాన్ని జయప్రదం చేయాలని కోరారు.గత సంవత్సరంలో కడపలో 2 లక్షల మందితో ఈ శోభా యాత్రను నిర్వహించి భారతదేశ వ్యాప్తంగా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా నిర్వహించే ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు శిక్షణ




వేంపల్లె, మేజర్‌న్యూస్ : జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనకు ఆరోగ్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నిషా తెలిపారు. శనివారం తాళ్లపల్లి పిహెచ్సి వైద్యాధికారి ఆధ్వర్యంలో ఈనెల 20 నుండి వచ్చే నెల ఫిబ్రవరి 2 వరకు కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే కార్యక్రమానికి పలు దిశానిర్దేశాలు చేశారు. స్పర్శ లేని మచ్చలు, పొడలు గుర్తించి ఉచిత చికిత్స అందజేయనున్నారు. ప్రజలు కూడా ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని ఆమె కోరారు. సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్వైజర్లు ఫక్రుద్దీన్, వెంకటలక్ష్మి, అరుణాదేవి, అంకయ్య, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పాటిమీద అంజన్నకు విశేష పూజలు



తొండూరు, మేజర్‌న్యూస్ : స్థానిక తొండూరులో వెలసిన పాటి మీద ఆంజనేయస్వామి వారికి ఈరోజు విశేష పూజలు జరిగాయి. అర్చకులు నాగరాజు స్వామి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం పంచామృతాభిషేకం,నిర్మాల్యవిసర్జన,విష్ణుపారాయణం,అష్టోత్తరం నిర్వహించి స్వామి వారి మూలవిరాట్‌కు పుష్పాలంకరణ చేసి,నైవేద్యం సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధికి సహకరించండి -సిపిఎం డిమాండ్

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని సిపిఎం పార్టీ కార్యాలయం ఆవరణలో కడప జిల్లా సమగ్ర అభివృద్ధి జరగాలని మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోరుమామిళ్ల సిపిఎం మండల కార్యదర్శి యన్ భైరవప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం విడిపోయిన తర్వాత కడప జిల్లా నష్టపోయిందన్నారు. కడప జిల్లాను గత ప్రభుత్వాలు ఏమి పట్టించుకోకుండా జిల్లాలోని వనరులను కూడా దోచుకోవడం జరిగిందని వారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వము కడప జిల్లా సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని అందులో భాగంగా జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ వెంటనే ఏర్పాటు చేయాలని వారు తెలిపారు. కడప జిల్లాలోని చెరువులు వాగులు కుంటలలో పూడికలు తీసి రైతులకు ప్రజలకు సాగునీరు త్రాగునీరు అందించి అభివృద్ధికి సహకరించాలన్నారు. జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులు కొరకు ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని అన్నారు. పోరుమామిళ్ల ప్రాంతంలో పాలకేంద్రం, పేపర్ మిల్లు, చక్కెర ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పోరుమామిళ్ల చెరువు బద్వేల్ చెరువుకు అనుసంధానం చేసి పెద్ద డ్యాం కడితే రైతాంగానికి లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గుండాల శ్రీనివాసులు,బీబి మరియు పార్టీ సభ్యులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు ఘన నివాళి



**వీరబల్లి ,మేజర్ న్యూస్:** విశ్వవిఖ్యాత నటసార్వభౌములు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా శనివారం వీరబల్లి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎం.భాను గోపాల్ రాజు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు , బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాలు చెందిన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలతో పాటు బిజెపి ,జనసేన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**వైబియన్ పల్లెలో...**



**రాజంపేట, మేజర్ న్యూస్:** విశ్వవిఖ్యాత నటసార్వ భౌముడు మాజీ ముఖ్యమంత్రి తెలుగు ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన మహెూన్నత వ్యక్తి శ్రీ నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి సందర్భంగా వైబియన్ పల్లిలో ఉన్న వారి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ తెలుగు ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన మహెూన్నత వ్యక్తి అని అన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అంటూ తన జీవితాన్ని తెలుగు ప్రజల శ్రేయస్సు కోసం అంకితం చేసిన ప్రజా నాయకులు, తెలుగుజాతి గర్వించదగిన మహెూన్నత శిఖరం, ఈ కార్యక్రమంలో ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు గొల్లపూడి శివ నారాయణ చౌదరి మహేంద్ర నాయుడు పోతు గుంట జయరామయ్య నాయుడు సిద్ధిక్ పి నాగేశ్వరరావు బాలసుబ్రమణ్యం నాయుడు బలగాల బాబు సన్నపునేని సుబ్బరాయుడు పోతుగుంట సుబ్బరాయుడు బాసినేని రెడ్డయ్య నాయుడు సన్నపునేని బాబు పథకముడి నరసయ్య ఆంజనే యులు తదితరులు పాల్గొన్నారు.

**తంబళ్లపల్లెలో...**



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తెలుగుజాతి ముద్దుబిడ్డ నిరుపేదల పాలిట పెన్నిధి టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు చరిత్ర పురుషుడని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి కొనియాడారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఎన్టీఆర్ చిత్రపటానికి ఆయన పూజలు చేసి ఎన్టీఆర్ టిడిపిని స్థాపించి అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి తో పాటు తెలుగుజాతి కీర్తిని దేశం తో పాటు విదేశాల్లో సైతం ఇనుమడింప చేశారని కొనియాడారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు తులసి ధర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ బేరి శ్రీనివాసులు, పెద్దేరు ప్రాజెక్టు చైర్మన్ కొటాల శివకుమార్,సోమశేఖర్, రామచంద్ర, నరసింహులు, లక్ష్మి నారాయణ నాయుడు, కాలా నారాయణ, పెద్ద వీరభద్ర,సుధాకర్ రెడ్డి,ఆనంద్, చెరువు సంఘం అధ్యక్షుడు ఆదిరెడ్డి, తరుగు శివారెడ్డి, వీరాంజనేయులు, గ్రామ ప్రధాన కార్యదర్శి మ్యూజికల్ శివ, టైల్స్ సీన,కుమార్ నాయుడు, రామలింగారెడ్డి, వందలాది టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

**కలికిరిలో...**



**కలికిరి మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు వర్ధంతిని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతిని కలికిరి క్రాస్ రోడ్ లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నిజాముద్దీన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదవారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. నాయకులు కార్యకర్తలు అందరూ ఆయన అడుగుజాడల్లో నడిచి పార్టీని ముందుకు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షుడు నిజాముద్దీన్, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎన్టీఆర్ వర్ధంతికి అన్నదానం భేష్!**



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా హై స్కూల్ కమిటీ చైర్మన్ శివకుమార్, టైల్స్ శ్రీనివాసులు, మాజీ ఉపసర్పంచ్ మణి బృందం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారిని టిడిపి ఇన్చార్జి జయచంద్రారెడ్డి, సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు,మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి,తో పాటు టిడిపి నాయకులు, జనసేన, బిజెపి నాయకులు ప్రశంసలతో ముంచెత్తారు. వారు మాట్లాడుతూ నాటికి నేటికీ తెలుగుజాతికి ఎన్టీఆర్ చిరస్మరణీయుడని ఆయన పేరుతో అన్నదానం చేయడం గర్వంగా ఉందని చెప్పారు.

**మదనపల్లెలో...**

**– ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ



వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం సిటిఎం నందు టిడిపి నాయకులు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా,టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల శివరాం ప్రతాప్ హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా ప్రజలు,టిడిపి కార్యకర్తలకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహ మాట్లాడుతూ తెలుగు ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్ స్థానం పదిలంగా ఉంటుందన్నారు. అటు రాజకీయాల్లో,సినిమా రంగాల్లో తనదైన ముద్ర వేసి అన్నగా బిరుదు గడించారన్నారు. సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ సారథ్యంలో తెలుగుదేశం పార్టీ తిరుగులేని శక్తిగా తయారైందన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,స్థానిక టిడిపి నాయకులు రెడ్డి రాంప్రసాద్,చల్లా నరసింహులు,మిట్టపల్లి రాజు మరియు బాలుస్వామి,జోళపాలెం దేవేంద్ర (చిన్ని) తదితరులు పాల్గొన్నారు.

**పెనగలూరులో...**



**పెనగలూరు, మేజర్ న్యూస్:** పెనగలూరు మండలంలోని నారాయణ నెల్లూరు గ్రామంలో జనవరి 18 నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా ఆయనను తలుచుకుంటూ చిత్రపటం ముందు కాలువ చైర్మన్ కేత చంద్రయ్య, ఉప సర్పంచ్ కేత సుబ్బ నరసయ్య, మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కళా చంద్ర, కేత నరసింహులు, బూత్ ఇంచార్జ్ దేవి శెట్టి వెంకటేశ్వర్లు, నాగార్జున ,తోట పిచ్చయ్య, తోట వాసు, హనుమంతులు ,శ్రీరామ సుబ్బయ్య యూనిట్ ఇంచార్జ్ గ్రామ పెద్దలు ఘన నివాళి అర్పించారు.

**సంబేపల్లిలో...**



**సంబేపల్లి, మేజర్ న్యూస్:** స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి నీ శనివారం సంబేపల్లి మండల కేంద్రంలో ఎన్టీఆర్ పటానికి పూలమాలలో టెంకాయలు కొట్టి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు యుగపురుషుడని అన్నారు ప్రతి ఒక్కరూ ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిట్స్ కళాశాల యువ హీరో కిరాణ్ అబ్బవరం సందడి

**- అట్టహాసంగా దిల్ రుబా సినిమా పాట ఆవిష్కరణ**



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు హీరో కిరణ్ అబ్బవరం నూతన సినిమా దిల్ రుబా సినిమా పాటని శనివారం కళాశాల ప్రాంగణంలో ప్రారంభించారు. సినీ ప్రియులు,మీడియా సిబ్బంది మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో గుమిగూడి ఈ ఉత్తేజకరమైన ఆవిష్కరణను వీక్షించారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిథిగా హీరో కిరణ్ అబ్బవరం మరియు హీరోయిన్ రుక్సార్ ధిల్లాన్ లు డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ విశ్వాస్ డేనియల్,కొరియోగ్రాఫర్ జట్టు మాస్టర్,గేయరచయిత భాస్కర్ భట్ల,దర్శకుడు అండ్ రచయిత విశ్వ కరుణ్,కళాశాల ఆర్ ఆర్ ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ ద్వారకానాథ్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఫై.రామనాథన్ మరియు కమల్ భాషలు పాల్గొన్నారు. కార్యక్రమంలో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ ఈ పాట మరియు సినిమా గురించి తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ,ఏ సినిమాకైనా సంగీతం గుండె లాంటిదని,మరియు ఈ మా దిల్ రుబా చిత్రంలో ఈ అగ్గిపుల్ల సాంగ్ ప్రేక్షకులతో లోతుగా ప్రతిధ్వనిస్తుందని మరియు అతి తక్కువ సమయంలోనే ఇష్టమైనదిగా మారుతుందని నేను విశ్వసిస్తున్నానని అన్నారు. సామ్ సీఎస్ స్వరపరిచిన ఈ పాటలో భాస్కర్ భట్ల రాసిన మనోహరమైన సాహిత్యం ఉంది మరియు అనురాగ్ కులకర్ణి స్వరాలు దీనికి ప్రాణం పోశాయన్నారు. మంత్రముగ్ధులను చేసే మా సినిమా టీజర్ ఇప్పటికే అభిమానులలో సంచలనం సృష్టించాయి,ఇది సినిమా విడుదల కోసం అంచనాలను పెంచిందన్నారు. ఈ లాంచ్‌లో మా పాట కు మిట్స్ విద్యార్థులు చేసిన డాన్స్ చాలా బాగుందని విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. సాంగ్ ప్రారంభోత్సవానికి కృషి చేసిన మిట్స్ యాజమాన్యం మరియు సిబ్బందికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే అరవ శ్రీధర్

**రైల్వే కోడూరు (రూరల్)మేజర్ న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని,రైల్వే కోడూరు ఎమ్మెల్యే,అరవ శ్రీధర్, అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ లు అన్నారు. రైల్వే కోడూరు పట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ప్రారంభించారు. ఎంపీడీవో కార్యాలయం నుండి ఎర్రచందనం పార్క్ వరకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్,డిఎఫ్ ఓ జగన్నాథం సింగ్,ఫారెస్ట్ రేంజర్ శ్యాంసుందర్, ఎంపీడీవో నాగార్జున రావు,తాసిల్దారు మహబూబ్ చాంద్ పలు శాఖ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులుతో ర్యాలీ నిర్వహించారు. ఎర్రచందనం పార్కులో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు. రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద చీపురు పట్టి ఆసుపత్రిలో పరిసరాలను శుభ్రం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు అటవీశాఖ అధికారి శ్యామ్ సుందర్ సి.హెచ్ నాగార్జున,ఎ.పి.యమ్.వసుంధర కూటమి నాయకులు తదితరులు పాల్గన్నారు.



# పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

**- స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్**



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు పట్టణంలోని స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించి,ఎంపీడీవో కార్యాలయం నుండి ఎర్రచందనం పార్క్ వరకు పారిశుద్ధ్య కార్మికులు, మహిళలు చేపట్టిన ర్యాలీలో అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ,డిఎఫ్ ఓ జగన్నాథం సింగ్ గ, ఫారెస్ట్ రేంజర్ , ఎంపీడీవో మరియు పలు శాఖ అధికారులతో కలిసి పాల్గొన్న ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ పాల్గొనడం జరిగినది, ఈ కార్యక్రమం ఎర్రచందనం పార్కులో లో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ,జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఎఫ్ఓ జగన్నాథం సింగ్ తర్వాత రైల్వేకోడూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద చీపురు పట్టి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పరిసరాలను శుభ్రం చేసిన శాసనసభ్యులు అరవ శ్రీధర్, ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రైల్వే కోడూరు చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ మాట్లాడుతూ:ఇలి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, మన ఇంటిని మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా పెట్టుకోవడమే మనము సమాజానికి అందిస్తున్న సేవా అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొనేదెల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం జరుగుతోందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని ఈ కార్యక్రమంలో



ప్రతి ఒక్కరూ భాగస్వాములై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నేడు దేశం, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రదేశాలలో స్వచ్ఛత కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మన మున్సిపాలిటీ మరియు గ్రామపంచాయతీలలో ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో పరిశుభ్రత కార్యక్రమాలు ముమ్మరం చేయాలన్నారు. రాబోయే రోజులలో రైల్వే కోడూరు పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్ది స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు, కార్మికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కలికిరిలో...

**కలికిరి మేజర్ న్యూస్ :** స్వచ్ఛతతోనే ఆరోగ్యం లభిస్తుందని ఎంపీడీవో భానుమూర్తి రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ -స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కలికిరి క్రాస్ రోడ్ లో కలికిరి మేజర్ పంచాయతీ ఈవో అశోక ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ర్యాలీ




నిర్వహించి, స్వచ్ఛ దివస్ పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, నాయకుల సహకారంతో గ్రామాలు పట్టణంలో పరిసరాలు శుభ్రంగా ఉంచి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం వారం రోజులు పాటు నిర్వహిస్తారని, దీనిపై ప్రజలందరకీ అధికారులు అవగాహన కల్పించి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి వెంకట ముని నాయుడు, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## చిట్వేలిలో...



**చిట్వేలి మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చీట్వేల్ పరిసర ప్రాంతం నందు స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఎంపీడీవో మోహన ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది ఎంపీడీవో మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దినస్ కార్యక్రమం జరుగుతుందని ఎక్కడ కూడా అపరశుభ్రత ఉండకూడదని పరిశుభ్రంగా ఉంచుకోవడం లక్ష్యంగా ఉండాలని అందుకు అధికారులు చొరవ చూపాలని ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు అందులో భాగంగా ర్యాలీ మరియు మానవహారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు మండల రెవెన్యూ అధికారి మరియు కార్యాలయం సిబ్బంది,మండల వెలుగు సిబ్బంది ఏపీఎం మరియు ఏపీవో, గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్ రెడ్డి గారు పంచాయతీ కార్యాలయ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు మరియు గ్రేడ్ వన్ పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో ర్యాలీగా మండల పరిషత్ కార్యాలయం నుండి తరలి బస్టాండ్ కూడలి వద్ద మానవహారం నిర్మించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేపించడం జరిగినది. ర్యాలీలో పాల్గొన్న గ్రామ ప్రజలకు బిస్కెట్స్ మరియు వాటర్ బాటిల్స్ అందించడం జరిగింది.

## అన్నమయ్య జిల్లాలో హరిహర నామామృత లిఖిత దీక్ష



**పెనగలూరు, మేజర్ న్యూస్:**పెనగలూరు మండలంలోని అత్తిగారి పల్లి గ్రామంలో నివాసముండే కరవది సాయిచంద్ ( సాయి స్వామి) శృంగేరి శారదా పీఠం లోని జగద్గురువులు అయినా అనంత విభూషిత శ్రీ శ్రీ శ్రీ భారతీ తీర్థ మహాస్వామి, అనంత విభూషిత శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి మహాస్వామి వారిచె సంకల్పించబడిన హరిహర నామామృత లిఖిత కార్యక్రమాన్ని చేపట్టి చిట్వేలి, రాజంపేట ,పెనగలూరు, నందలూరు మండలాలలోని భక్తాదులచే వ్రాయిస్తూ ఉన్నారు ఇందులో భాగంగా నందలూరు మండలంలోని బండాత్మకూరు శివకుమార్ స్వామి, సామవేదం సంతోష్ స్వామి ఆధ్వర్యంలో విజయవంతంగా చేస్తున్నారు. ఇందులో పాల్గొనదలచిన వారు ఎవరైనా ఆసక్తి ఉంటే సాయి స్వామి గారిని 9505295729 మొబైల్ నెంబర్ ద్వారా కాంటాక్ట్ కావలసిందిగా తెలియజేశారు .

## ఉచిత గుండె వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి నక్కలదిన్నె వద్ద ఉన్న సత్సంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వాస్థ్య హాస్పిటల్ నందు శనివారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది.పట్టణ,పరిసర ప్రాంతాల నుంచి పలువురు గుండె సంబంధిత సమస్యలు గల వారు వచ్చి పరీక్షలు చేయించుకున్నారు.ప్రతి నెల మూడవ శనివారం స్వాస్థ్య హాస్పిటల్ నందు ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని మార్కెటింగ్ హెడ్ పవన్,హరిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైదేహి హాస్పిటల్ (బెంగళూరు) సిబ్బంది మరియు స్వాస్థ్య హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.




## రసవత్తరంగా సబ్ జూనియర్ హాకీ పోటీలు

- ఫైనల్స్ లో ప్రవేశించిన కడప- అనకాపల్లి జట్లు

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లి బీటీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న 14వ హాకీ ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ హాకీ పోటీలు హెూరాహెూరీగా సాగాయి.ఈ పోటీల్లో కడప,అనకాపల్లి జట్లు సత్తా చాటి ఫైనల్ స్థానాన్ని ఖరారు చేసుకున్నాయి.14వ హాకీ ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ హాకీ పోటీలు గత రెండు రోజులుగా మదనపల్లె బీటి కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నారు.కృష్ణ, విశాఖపట్నం, ఎన్టీఆర్,గుంటూరు, నెల్లూరు,ఏలూరు, కడప,కాకినాడ, తిరుపతి, సత్యసాయి జిల్లా,పశ్చిమగోదావరి, అన్నమయ్య,చిత్తూరు, అనకాపల్లి జిల్లాల నుంచి హాకీ జట్లు పాల్గొన్నాయి.శనివారం నిర్వహించిన లీగ్ దశ నుంచి క్వార్టర్ ఫైనల్ దాటుకుని సెమీఫైనల్ లో కడప,తిరుపతి జట్లు అన్నమయ్య,అనకాపల్లి జట్లు హెూరాహెూరీగా తలపడ్డాయి.ఈ పోటీల్లో కడప,అనకాపల్లి జట్లు సత్తాచాటి ఫైనల్ బెర్త్ ను ఖరారు



చేరుకున్నాయి.ఆదివారం ఫైనల్ మ్యాచ్ ను నిర్వహిస్తున్నట్లు హాకీ అకాడమీ జనరల్ సెక్రటరీ శివప్రసాద్ తెలిపారు.శనివారం జరిగిన మ్యాచ్ లను హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చాణిక్యరాజు,ట్రెజరర్ థామస్ లు వీక్షించారు.

## బస్సు,లారీ డ్రైవర్లకు కంటిచూపు మెరుగ్గా ఉండాలి

**- డిటిఓ ప్రసాద్ సూచనలు**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2025లో భాగంగా శనివారం మదనపల్లి ఆర్టీవో కార్యాలయం నందు ఆర్టీసీ,లారీ డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు.మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివలింగయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా రవాణా అధికారి ప్రసాద్,ఆర్టీవో అశోక్ ప్రతాప్ రావులు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు కంటి చూపు బాగున్నప్పుడే వాహనాలను సమర్థవంతంగా




నడపగలరన్నారు.ముఖ్యంగా లారీలు,బస్సు డ్రైవర్లు కంటి చూపుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.ఎందుకంటే వారు సుదీర్ఘ ప్రయాణం చేయవలసి ఉంటుంది.అదేవిధంగా రహదారి నియమ,నిబంధనలు డ్రైవర్లు పాటించాలని,తద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చునన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని,ఇందుకు డ్రైవర్లు హాజరు కావడం శుభసూచక ``మన్నారు. ఎంవిఐలు దినేష్ చంద్ర,శ్రీహరి ఆర్టీఓ కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.